

మీ విజన్ మారాలి!

- ఉమ్మడి జిల్లాలో అభివృద్ధికి ఆస్కారం
- కోనసీమలో తలసరి ఆదాయం పెంచండి
- కాకినాడ-అనకాపల్లి మధ్య ఎయిర్‌పోర్టు
- కడియం నర్సరీలను అభివృద్ధి చేయాలి
- ఎకనమిక్ రీజియన్ సదస్సులో సీఎం
- కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశం

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో అభివృద్ధికి చాలా ఆస్కారం ఉంది. కానీ ఆ స్థాయిలో ఇంకా అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ జిల్లాలను విశాఖ ఎకనమిక్ రీజియన్‌లో చేర్చిన నేపథ్యంలో విజన్ ప్లాన్‌తో అభివృద్ధిని పరుగులు పెట్టించాలి. ఆయా జిల్లా కలెక్టర్లకు ఈరోజు నుంచే రన్నింగ్‌రేస్ మొదలైనట్టు అని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ సదస్సు గురువారం విశాఖలో జరిగింది. రీజియన్ పరిధిలోని తొమ్మిది జిల్లాల కలెక్టర్లను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. సదస్సులో కాకినాడ, కోనసీమ కలెక్టర్లు షాన్‌మోహన్, మహేష్‌కుమార్, తూర్పుగోదావరి నుంచి మరికొందరు అధికారులు హాజరయ్యారు. ఎకనమిక్ రీజియన్ పరిధిలోని జిల్లాల్లో ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్తు అభివృద్ధి ఏవిధంగా చేయాలనే దానిపై ప్రత్యేక బుక్‌లెట్‌ను సీఎం ఆవిష్కరించారు. రీజియన్ పరిధిలోని జిల్లాల్లో పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించడానికి పెద్దఎత్తున కలెక్టర్లు కృషిచేయాలని ఆదేశించారు. పర్యాటక ఈవెంట్లు, ఎగ్జిబిషన్లు తరచూ జరగాలని సూచించారు. విశాఖ నుంచి చెన్నై వరకు ప్రస్తుతం ఉన్న రెండు రైల్వే లైన్లు భవిష్యత్తులో నాలుగుకు పెరగబోతున్నాయని తద్వారా రైళ్ల వేగం పెరుగుతుందన్నారు. సముద్ర తీరం, హైవేలు విస్తృతంగా ఉన్నాయని, ఎయిర్ కనెక్టివిటీని పెంచడం కోసం కాకినాడ-అనకాపల్లి మధ్య చిన్న ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లాలో అద్భుతమైన కడియం నర్సరీలు ఉన్నాయని, వీటిని ఇంకా లాజికల్‌గా మరింతగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు చాలా ఉన్నా సరే వాటిని మరింతగా ప్రమోట్ చేయడం లేదని దీనిపైనా దృష్టిసారించాలని సూచించారు. సముద్రం, నది ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో రివర్‌క్రూయిజ్‌కు చాలా భవిష్యత్తు ఉందన్నారు. అన్నవరం నుంచి శ్రీకాకుళం వరకు టెంపుల్ టూరిజం మరింత అభివృద్ధిచేయాలని ఆదేశించారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలోని జిల్లాల అభివృద్ధికి తరచూ సమీక్షలు జరగాలని, ఈ రీజియన్‌కు ఛైర్మన్‌గా తానే వ్యవహరిస్తానని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కోనసీమ తలసరి ఆదాయం రూ.2.06 లక్షలు

తలసరి ఆదాయంలో కోనసీమ జిల్లా చాలా వెనుకబడి ఉందని సీఎం గుర్తుచేశారు. ఆ జిల్లా కలెక్టర్ ఇక్కడే ఉన్నారు.. ప్రజల తలసరి ఆదాయం పెంచకపోతే ప్రజలకు అన్యాయం జరుగుతుంది. దీనిపై దృష్టిసారించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని ఆదేశించారు. రీజియన్‌లోని తొమ్మిది జిల్లాల్లో ప్రజల తలసరి ఆదాయాలను ప్రస్తావించారు. కాకినాడ జిల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.2.42 లక్షలు, కోనసీమ రూ.2.06 లక్షలు, తూర్పుగోదావరి జిల్లా 2.59 లక్షలుగా ఉందన్నారు. ఇకపై రీజియన్ పరిధిలో జిల్లాల్లో అభివృద్ధిని పరుగులు తీయించడానికి విజన్ ప్లాన్ అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లాలు ఏ అంశాల్లో బలంగా ఉన్నాయి.. ఎక్కడ వెనుకబడి ఉన్నాయో గుర్తించి అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కాకినాడలో రెండు పోర్టులను విదేశీ ఎగుమతులు దిగుమతులకు ఎక్కువగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ సాగు విషయంలో రీఓరియంటేషన్ జరగాలని చెప్పారు.

ధాన్యం సేకరణకు సిద్ధం!



గంటిపెదపూడిలో పంటకోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు



మండపేట మండలం ఏడిదలో ఇటీవల ధాన్యంకొనుగోలు ప్రారంభంలో శాంపిల్స్ పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

- జిల్లాలో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- 204 రైతు సేవా కేంద్రాల ఏర్పాటు లక్ష్యం కాగా 68 ప్రారంభం
- 1300 వాహనాలకు జీపీఎస్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు
- 85 లక్షల గోనె సంచులు సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో 8,698 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

ప్రకృతి వైపరీత్యాలకు ఎదురొడ్డి వ్యయ ప్రయాసలకోర్చి పండించిన ధాన్యం సేకరణకు జిల్లా సివిల్ సప్లయిస్‌శాఖ సమాయత్తమైంది. ముందస్తు ప్రణాళికలతో జిల్లాలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు అప్పుడే శ్రీకారం చుట్టింది. జిల్లావ్యాప్తంగా ఉన్న 22 మండలాల పరిధిలో ఇప్పటికే మండపేట, రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. 2025-26 సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో వరిసాగు విస్తీర్ణం ఆధారంగా 4.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. స్థానిక వినియోగానికిపోగా మిగిలిన 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యంగా సివిల్ సప్లయిస్‌శాఖ నిర్ణయించింది. ఇందుకోసం కోనసీమ జిల్లావ్యాప్తంగా 204 రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు లక్ష్యం కాగా, ఇప్పటికే 68 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టారు. ధాన్యం సేకరించేందుకు 85 లక్షల గోనె సంచులను సిద్ధంగా ఉంచాలని నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా 2వేల వాహనాలను ధాన్యం కొనుగోలు కోసం సిద్ధంచేయాలని ప్రణాళికలు రూపొందించగా, 1300 వాహనాలకు జీపీఎస్ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేశారు. రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాలశాఖ అధికారుల సమన్వయ పర్యవేక్షణతో కొనుగోలు చేపట్టాలని జిల్లా అధికారులు ఇప్పటికే సూచించారు. జిల్లాలో 151 రైసుమిల్లులకు లక్ష్యాన్ని నిర్ణయించారు. అంతేకాకుండా గతంలో ధాన్యం కొనుగోలులో జిల్లాని అగ్రగామిగా నిలిపిన రీతిలోనే ఖరీఫ్ సీజన్‌లో కూడా అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ మహేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పంట సీజన్‌లో ధాన్యానికి రూ.69 మద్దతు ధర పెంచారు. గోనె సంచులకు రూ.4.74 అద్దెగా నిర్ణయించారు. ధాన్యం విక్రయించిన ఆర్‌ఎస్కే (రైతు సేవా కేంద్రం) నుంచి రైసుమిల్లులకు చేరేవరకు ఒకే కంపెనీకి చెందిన సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుత తుఫాన్ సీజన్‌లో జిల్లాలో 72 వేల ఎకరాలకు నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేసినప్పటికీ రైతుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం మేరకు ధాన్యం సేకరణ కొనుగోలు జరగాల్సిందేనని అధికారులు స్పష్టంచేశారు. దీనిలో భాగంగా ధాన్యం సేకరణకు కొన్ని మార్గదర్శకాలు నిర్ణయించారు. ఈ మేరకు ఏ గ్రేడ్ రకాన్ని క్వింటాల్ రూ.2389గాను, సాధారణ రకం (కామన్) రూ.2369గా ధర నిర్ణయించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లాస్థాయిలో కంట్రోల్ రూం నంబరు 8309432487, 94416 92275, టోల్‌ఫ్రీ నంబరు 1967ను సంప్రదించాలని రైతులకు అధికారులు సూచించారు. ధాన్యం విక్రయించిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు జమచేయాలని నిర్ణయించారు.

8,698 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

జిల్లాలో 1524 మంది రైతుల నుంచి 8,698.800 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటివరకు సేకరించాం. 204 ఆర్‌ఎస్కేల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికే 68 కేంద్రాలను ప్రారంభించాం. బుధవారం ఒక్కరోజు 2,759 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించాం. గురువారం 2,958 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశాం.

- పి.శ్రీనివాస్, మేనేజర్, జిల్లా సివిల్ సప్లయిస్



ఊపందుకున్న కోతలు

- జిల్లాలో 1,67,406 ఎకరాలకు 4,900 ఎకరాల్లో వరికోతలు పూర్తి
- ఎకరాకు 25 నుంచి 35 బస్తాల దిగుబడి

పి.గన్నవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వరిచేలు ఈనిక, గింజ పాలు పోసుకునే దశల్లో ఉన్న సమయంలో మొంథా తుఫాన్ అన్నదాతల వెన్నులో వణుకు పుట్టించింది. దీంతో పలుచోట్ల స్వర్ణ రకం వరిచేలు నేలనంటడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మొత్తం మీద తుఫాన్ బారి నుంచి బయటపడడంతో ఇప్పుడిప్పుడే వరికోతలు ఊపందుకున్నాయి. ఈసారి 138, స్వర్ణ(7029), 333రకాలను రైతులు ఎంపిక చేసుకున్నారు. ఈసారి మొదటి పంటకు రైతులకు సుమారుగా ఆశించిన దిగుబడులు వస్తున్నాయనే చెప్పవచ్చు. తుఫాన్ లేకపోతే దిగుబడులు మరింత పెరిగే అవకాశం ఉండేదని రైతులు భావిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మొదటి పంటకు 1,67,406 ఎకరాల్లో వరి పంటను రైతులు పండించగా, ఇప్పటివరకు 4900 ఎకరాల్లో వరికోతలు పూర్తయ్యాయి. ముఖ్యంగా ఈస్ట్రన్ డెల్టా పరిధిలోని మండపేట, రామచంద్రపురం, రాయవరం, కపిలేశ్వరపురం, ద్రాక్షారామం, ఆలమూరు మండలాలతోపాటు సెంట్రల్ డెల్టా పరిధిలోని అయినవిల్లి మండలంలో వరికోతలు ముమ్మరంగా మొదలయ్యాయి. కొన్నిచోట్ల ఎకరాకు 24 బస్తాలు నుంచి 25 వరకు, మరికొన్నిచోట్ల 30 నుంచి 31 వరకు దిగుబడులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇక తుఫాన్ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పంట నష్టాలను నమోదు చేయగా 72,200 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్టు నిర్ధారణకు వచ్చారు.

రెండో పంటకు 1121, 3626 రకాలు

వరిలో రెండో పంటకు సంబంధించి 1121, 3626 (బొండాలు) రకాలను మాత్రమే రైతులు ఎంచుకోవాలి. 1121 అయితే ధాన్యం ముక్కకాకుండా ఉంటుందని, 3626 రకం దిగుబడి పెరగడంతోపాటు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఈసారి 1293 రకాన్ని కూడా రైతులకు పరిచయం చేస్తున్నాం. ఈరకం 120 రోజుల్లో పంట చేతికి రావడంతోపాటు సన్నగింజ రకం. మార్టేరు వరిపరిశోధన స్థానం నుంచి 1293 రకం విత్తనం తీసుకువస్తున్నాం. ఆసక్తిగల రైతులతో ప్రతి మండలంలో పలుచోట్ల ఈ వంగడాలు సాగుచేయించనున్నాం.

- బోసుబాబు, జిల్లా వ్యవసాయాధికారి



కూరలు కారంగా..

- మండిపోతున్న ధరలు
- అధిక వర్షాలు, వరస తుఫాన్‌లకు దెబ్బతిన్న తోటలు
- గణనీయంగా తగ్గిన దిగుబడులు
- ఇరవై రోజులు ఇలానే కొనసాగే పరిస్థితి
- రిటైల్‌గా ఏ కూరగాయలైనా ధరలు ఆకాశంలోనే..

ఆలమూరు, నవంబరు13(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం అంటేనే వ్రతాలు, నోములు, వనభోజనాలు.. దీంతో అధిక శాతం మంది శాఖాహారంపైనే ఆధారపడంతోపాటు అధిక వర్షాలు, వరస తుఫాన్‌ల కారణంగా దిగుబడులు తగ్గి ధరలు ఆకాశానంటుతున్నాయి. ఈ ఏడాది తరచు తుఫాన్‌లు రావడంతోపాటు అధిక వర్షాలకు లంక భూముల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో మెట్ట ప్రాంతాల్లో సాగుపైనే ప్రస్తుతం ఆధారపడి ఉంది. ఆలమూరు మండలం మడికి అంతర్‌రాష్ట్ర కూరగాయల మార్కెట్‌కు అధికంగా లంక భూముల నుంచి కూరగాయలు వస్తుంటాయి. ఈసారి లంక తోటలు దెబ్బతినడంతో కార్తీకమాసంలో పూర్తిగా మెట్ట సాగుపైనే మార్కెట్ నడుస్తోంది. కూరగాయలకు మంచి డిమాండ్ ఉండడంతో మెట్ట నుంచి తీసుకొస్తున్న రైతుల పంట పండింది. సాధారణంగా రెండు మూడు కూరగాయలు దిగుబడులు తగ్గితే వాటి ధరలు పెరిగేవి. ఈసారి అలాకాకుండా అన్ని రకాల కూరగాయలు మార్కెట్‌లో కిలో రూ.వందపైనే పలుకుతున్నాయి. కూరగాయల తోటలు తుఫాన్‌కు భారీగా దెబ్బతినడంతో దిగుబడులు లేక కూరగాయల ధరలు అమాంతరంగా పెరిగిపోయాయి. మడికి అంతర్‌రాష్ట్ర కూరగాయల మార్కెట్‌కు మూడు రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి అవుతాయి. అలాగే ఇక్కడ నుంచి పలు ప్రాంతాలకు ఎగుమతులు జరుగుతాయి. అన్ని ప్రాంతాల్లో ఒకేసారి కూరగాయల పంటలు దెబ్బతినడంతో ఇక్కడకు దిగుమతులు తగ్గిపోయినట్టు వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్లో టమాటో, బంగాళాదుంప రేట్లు కాస్త అందుబాటులో ఉన్నాయి. మరో 20 రోజుల తర్వాత కొత్త పంటలు దిగుబడులకు వచ్చి ధరలు తగ్గే అవకాశం ఉందని హోల్‌సేల్ వ్యాపారి చెల్లుబోయిన సింహచలం తెలిపారు.

మడికి మార్కెట్‌లో పది కిలోల ధర

వంకాయలు	రూ.650-800
బెండ	రూ.550
దొండ	రూ.600
చిక్కుళ్లు	రూ.1000
కాకర	రూ.500
పచ్చిమిర్చి (లావు)	రూ.600
పచ్చిమిర్చి (సన్నాలు)	రూ.250
బంగాళాదుంప	రూ.250
కంద	రూ.300
టమోటో	రూ.250
అనభకాయ ఒకటి	రూ.30



పి.గన్నవరం సొసైటీలో పశుదాణా దిగుమతిని పరిశీలిస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ జి.శ్రీనివాస్

ఫ్యాక్టరీ ధరలకే పాడి రైతులకు పశువుల దాణా

40 పీఏసీఎస్‌లకు దాణా సిద్ధం : జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు

అమలాపురం రూరల్/పి.గన్నవరం, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో పాడిరైతుకు తక్కువ రేటుకు నాణ్యమైన పశుదాణాను అందించాలనే లక్ష్యం పెట్టుకున్నారు. జిల్లాలో పాలు దిగుబడిని పెంచి పాడిపరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు ఈ మార్గాన్ని ఎంపిక చేశారు. దీంతో కలెక్టర్ పలుదఫాలుగా పశువైద్యాధికారులతో చర్చలు జరిపి దళారులు ప్రమేయం లేకుండా నేరుగా దాణా తయారీ కేంద్రం నుంచి రైతుకు దాణాను అందించాలనే లక్ష్యంతో సొసైటీలను ఎంచుకున్నారు. మొదటగా జిల్లాలో రామచంద్రపురం, పి.గన్నవరం, మలికిపురం మండలాల్లో పలు సొసైటీలకు 75 టన్నుల దాణా పంపించారు. 50కిలోల పశుదాణా బ్యాగ్‌పై 'కోనసీమ పశువుల దాణా - అధిక పాలకు పోషణ' అనే లోగోతోపాటు జిల్లా పశుసంవర్ధక శాఖ, సహకార శాఖ సమన్వయంతో అని ముద్రించారు. ఈ తరహా పశుదాణా పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలోనే కోనసీమ జిల్లాలోనే ప్రారంభించడంతో విజయవంతమైతే మిగిలిన జిల్లాలు కూడా కోనసీమను ఆదర్శంగా తీసుకోనున్నాయి. ఈ నేపథ్యంలో పాడి రైతులకు నాణ్యమైన పశువుల దాణా సరఫరా చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించినట్టు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె.వెంకట్రావు తెలిపారు. ఫ్యాక్టరీ ధరలకే పాడి రైతులకు పశువుల దాణాను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. తొలివిడతలో జిల్లాలోని నలభై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పశువుల దాణా అందుబాటులో ఉంచామన్నారు. మలి విడతలో జిల్లాలోని మిగిలిన పీఏసీఎస్‌లలో అందుబాటులోకి తెస్తామన్నారు. అతితక్కువ ధరకు అన్ని పోషక విలువలతో కూడిన 50 కిలోల పశువుల దాణా బస్తాను రూ.1050కే సొసైటీల్లో అందుబాటులో ఉంచినట్టు డాక్టర్ వెంకట్రావు తెలిపారు. ఎ.వేమవరప్పాడులో గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోశ వ్యాధుల శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఉపసర్పంచ్ వాకపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన శిబిరానికి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు, మండపేట పశుశిక్షణ శిబిరం సంయుక్త సంచాలకుడు డాక్టర్ వై.వెంకటేష్, ఉపసంచాలకుడు డాక్టర్ కర్నీడి మూర్తి, డాక్టర్ మనోజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరంలోని పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ పశువుల దాణా కావాల్సిన వారు సమీపంలోని వైద్య సహాయకులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



అమలాపురంలో ఎంఈవోల సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి బాషా

పదో తరగతి పరీక్షా కేంద్రాల ఎంపికపై అలసత్వం వద్దు

డీఈవో సలీంబాషా

అమలాపురంటౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా సూచించారు. అమలాపురం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బీర హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ సలీంబాషా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసే విషయంలో ఎంఈవోలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, విద్యుత్, పరీక్షలు రాసే బెంచీలు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఏ ఒక్క విద్యార్థి నేలపై కూర్చొని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదన్నారు. సెక్యూరిటీ పరంగా అన్ని భద్రతా చర్యలను పరీక్షా కేంద్రాల్లో తీసుకోవాలన్నారు. గతేడాది నిర్వహించిన పబ్లిక్ పరీక్షలు ఏవిధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించామో అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాశాఖాధికారుల సూచనలను ఆయన నమోదు చేసుకున్నారు. ఉప విద్యాశాఖాధికారులు గుబ్బల సూర్యప్రకాశం, పి.లక్ష్మణమూర్తి, సమగ్రశిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి పి.రాంబాబు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం కోసం స్థలం పరిశీలన

మామిడికుదురు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మెటీరియల్ స్టోర్స్, ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం అమలాపురం ఆర్డీవో కె.మాధవి గురువారం స్థల పరిశీలన చేశారు. మండల పరిధిలోని నగరం, గెద్దాడ గ్రామాల్లో సంబంధిత సంస్థ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, ఇతర వస్తువులను స్టోర్ చేయడానికి తగిన నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేసినట్టు ఆర్డీవో మాధవి తెలిపారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.రాజేశ్వరి, తహశీల్దార్ సునీల్‌కుమార్, ఆర్ఐ ఇబ్రహీం, సిబ్బంది పాల్గొన్నారు.



గెద్దాడలో స్థల పరిశీలన చేస్తున్న ఆర్డీవో

మాస్టారు : ఒక 20 ఏళ్ల కుర్రాడు.. చదువులో ఫస్ట్..మాస్టారి ప్రియశిష్యుడు. ఆ అభిమానంతో బాల్యం గురించి చెప్పమని స్టేజ్‌పైకి పిలిచారు..

విద్యార్థి : మాస్టారిని చూసి బాల్యం గురించి ఏం చెబుతాం సార్ అన్నాడు.. అది విన్నవారంతా ఒక్కసారి అవాక్కయ్యారు..

మాస్టారు : నీకు బాల్యం లేదా అని మాస్టారు తిరిగి ప్రశ్నించాడు..

విద్యార్థి : వెంటనే ఉంది సార్..

మాస్టారు : అయితే చెప్పు అన్నారు..

విద్యార్థి : బాల్యం గురించి చెప్పడం మొదలుపెట్టాడు.. చదివిన పాఠశాల.. ర్యాంకులు తప్ప.. ఏమీ లేదు..

మాస్టారు : ఇదేనా నీ బాల్యం..

విద్యార్థి : అవును సార్.. మా అమ్మానాన్న ఉద్యోగులు... నేను చిన్నతనం నుంచి హాస్టల్ ఉండి చదువుకున్నా అని తన బాల్యం గురించి చెప్పుకొచ్చాడు.



మారాలి.. అమ్మా..నాన్న!

ఈ తరం విద్యార్థులను ఎవరిని పలకరించినా ఇదే బాల్యం.. ఆటల్లేవ్.. పాటల్లేవ్.. తాత నానమ్మతో కబుర్లేవ్.. పుస్తకాలతో కుస్తీ.. ర్యాంకులతో దోస్తీ.. ఉరుకులు.. పరుగుల జీవితమే.. క్లాస్‌లో ఫస్ట్ వస్తేనే మాటలైనా.. ఆటలైనా లేదంటే అన్నీ కట్.. ఎటు పోతోంది బాల్యం.. ఏమైపోతోంది బాల్యం.. అందుకే ఒకనాడు కానరాని బాలల బలవన్మరణాలు మనం చూస్తున్నాం.. తల్లిదండ్రులారా బాల్యాన్ని బంధించవద్దు.. మీ బాల్యాన్ని మీ పిల్లల్లో చూడండి.. ఆడుకోనివ్వండి.. చదువుకోనివ్వండి.. వారికి మీలా బాల్యం గురుతులు ఉండేలా చూడండి.. నేడు బాలల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

నేడు బాలల దినోత్సవం



హ్యాపీ..హ్యాపీ డే!

బాలల దినోత్సవం పాఠశాలల్లో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆయా పాఠశాలల్లో సందడి చేశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గౌతమి ఇంగ్లిషు మీడియం స్కూలు విద్యార్థులు గురువారం హ్యాపీ చిల్డ్రన్స్‌డే ఆకారంలో కూర్చుని శుభాకాంక్షలు తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

- గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి)

మీకూ.. చట్టాలున్నాయ్!



(మండపేట -ఆంధ్రజ్యోతి)

నేటి బాలలే రేపటి పౌరులు.. దేశభవిష్యత్ బాలల చేతుల్లోనే ఉంది. బారత రాజ్యాంగం ప్రతి చిన్నారి గౌరవ ప్రదమైన జీవితానికి హక్కులు కల్పించింది.ఆ హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం అనేక చట్టాలను చేసింది. కానీ వాటిపై సరైన అవగాహన లేదు. బాలల హక్కుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలపై తెలుసుకుందాం..

- **జూవైనల్ చట్టం** : ఇది 2015లో అమల్లోకి వచ్చింది. 18 ఏళ్లలోపు వయసున్న పిల్లలంతా బాలలే. నేరాల్లో చిక్కుకున్న లేదా రక్షణ అవ సరమైన పిల్లలకు న్యాయపరమైన రక్షణ కల్పిం చేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో జూవైనల్ జస్టిస్ బోర్డులు ఏర్పాటయ్యాయి.బాల సంరక్షణ కమిటీ లు,పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- **విద్యాహక్కు** : బడి ఈడు పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2009లో ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. 6-14 సంవత్సరాలు వయసు కలిగిన బాలలకు కుల, ఆర్థిక అసమానతలకు అతీతంగా విద్యను హక్కుగా గుర్తించి అమలు చేస్తున్నారు.
- **బాలకార్మిక వ్యవస్థ నిరోధక చట్టం** : 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవటం నేరంగా భావిస్తూ 1986లో బాలకార్మిక చట్టాన్ని అమల్లోకి తెచ్చింది.14-18 ఏళ్లలోపు పిల్లలను ఉద్యోగాల్లో పెట్టడాన్ని ఈ చట్టం నిరోధిస్తుంది.
- **రక్షణగా 1098** : ఎవరైనా చిన్నారి ప్రమాదంలో ఉన్నారని తెలిస్తే చైల్డ్‌లైన్ నెంబరు 1098కు ఫోన్‌చేస్తే సంబంధిత అధికారులు స్పందించి రక్షణ కల్పిస్తారు. ఈ నెంబర్ 24 గంటలు అందుబాటులోనే ఉంటుంది.
- **బాల్యవివాహ నిషేద చట్టం 2006** : 18 ఏళ్ల వయసున్న అమ్మాయిలు, 21 ఏళ్లలోపు వయ సున్న అబ్బాయిలకు పెళ్లి చేయడం నేరం. ఒక వేళ ఇలాంటి వివాహం జరిగినా చెల్లదు. చట్టరిత్యా కూడా నేరంగా పరిగణిస్తారు.
- **పోక్సో చట్టం** : లింగ వివక్ష లేకుండా 18 ఏళ్ల లోపు పిల్లలు లైంగిక దాడులకు గురైతే వారికి రక్షణ కల్పించడమే పోక్సోచట్టం(2012). నేర తీవ్రతను బట్టి జీవితఖైదు లేదా ఉరిశిక్ష విధిం చే అవకాశం ఉంది. కేసులు విచారణకు కేంద్రం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసింది.
- **ఉచిత న్యాయ సహాయం** : న్యాయ సేవాధి కార చట్టం ప్రకారం బాలలందరూ ఉచిత న్యాయ సహాయానికి అర్హులే.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో న్యాయసేవాధికార సంస్థను సంప్ర దించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు.

పిల్లలను చైతన్యపరచాలి

బాలల హక్కుల రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నప్పటికి వాటిపై అవగాహన లేక న్యాయం పొందలేక పోతున్నారు. పిల్లలను చైతన్య పరిచే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పాఠశాలలు ,కళా శాలల్లో న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తోంది. ప్రతి ఒక్కరు చట్టాలు తెలుసుకుని పిల్లలను చైతన్య పరచాలి.

- అబ్బులునాయుడు, న్యాయవాది, మండపేట

వీరి..వీరి గుమ్మడిపండు.. వీరి పేరేమి!

(మండపేట -ఆంధ్రజ్యోతి)

కాలం మారింది.. పల్లె జనం పట్టణ బాట పడుతున్నారు. వీరిలో పిల్లల చదువుల నిమిత్తం వచ్చే వారే ఎక్కువ. పూర్వం గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠ శాలల్లో పిల్లలను చదివించుకునేవారు. కానీ నేడు కార్పోరేట్ విద్యకు అలవాటు పడి ప్రైవేటు విద్యాసంస్థల్లో పిల్లలను చేర్పించి వారి కోసం తల్లిదండ్రులు పట్టణాల బాట పడుతు న్నారు. మార్కులు ర్యాంకులు మంచి కళాశాలలో సీట్లకు పిల్లలను ఆటపాటలకు దూరం చేస్తున్నారు. చదువుల పేరిట పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పూర్వం ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు పిల్లలకు తల్లిదండ్రులతో పాటు తాత బామ్మ, మావయ్య, చిన్నాన్న, చిన్నమ్మ, పెద్దమ్మ, అత్తమామ ఇలా అనేక బంధాలు ఉండేవి.కానీ నేటి పిల్లలకు అంకుల్ అంటీ పేర్లు తప్పించి అసలు బంధువులెవరు వారేమవు తారో కూడా తెలియని పరిస్థితి.నోరారా తాతయ్య అమ్మమ్మ, నానమ్మ, మావయ్య అమ్మానాన్న అన్న తమ్ముడు పేర్లు కూడా పిల్లల నోట విందామన్న వినిపించడం లేదు. కారణం నేడు ప్రైవేటు పాఠశాలల్లో చదువుల చట్రంలో పిల్లలు బందీలుగా మారిపోతు న్నారు. ర్యాంకులు మార్కులు పేరిట పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నలిగిపోతున్నారు. పిల్లలు ఆడిపాడే సమయం లేక మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. పూర్వం పిల్లలకు బామ్మ తాతయ్యల నీతికథలు చెప్పేవారు..పాతకాలంనాటి జ్ఞాపకాలు చెప్పేవారు. ఎలా ఉండకూడదో .. ఎలా ఉండాలో చెప్పేవారు.. అందుకే నాడు చిన్నారులకు ఆత్మహత్య అంటే కూడా ఏంటో తెలి యదు.. నేడు వారేవరు పిల్లలకు దగ్గరగా ఉండకపోవడం వారంతా పల్లెల్లో ఉండడం చదువుల పేరిట పట్టణాల్లో పిల్లలు ఉండడం వల్ల పిల్లల పల్లె బంధాలకు దూరమవుతూ పట్టణ వాతావరణంలో ఉండిపోతున్నారు. కేవలం పండుగల సమయంలో తప్ప పల్లె వాతావరణం గురించి పిల్లలకు తెలియడం లేదు. ప్రస్తుతం పిల్లలు సెల్‌ఫోన్‌కు బందీగా మారిపోయారు. పూర్వం నీతికథల పుస్తకాలు చదువుకునేవారు.కానీ నేడు అంతా సెల్‌లో ఆటలు ఇంటర్‌నెట్‌లో పాఠాలు, సినిమాలతో బాల్యం గడిచి పోతుంది.

- చిన్ననాటి చిరు గురుతుల్లేవ్
- బంధువులులేరు.. సమయమూ లేదు..
- చదువుల పేరిట పట్టణాలకు క్యూ
- 24 గంటలూ పుస్తకాలతో కుస్తీ
- బందీగా మారుతున్న చిన్నారులు
- మానసిక ఒత్తిడిలో బాల్యం

పూర్వం పిల్లలు బడి నుంచి ఇంటికి రాగానే తోటిపిల్లలతో ఏడుపెంకెలు ఆట, గోలీలు కోతి కొమ్మచ్చి, వాలీబాల్, షటిల్, పరుగుపందాలు, వీరివీరి గుమ్మడిపండు, అష్ట చమ్మా వంటి ఆటపాటలతో ఆనందంగా గడిపేవారు. నేడు అవేమీ మచ్చుకు కనిపించడం లేదు. చదువులు పేరిట పట్టణ బాట పట్టిన చిన్నారులు జంక్‌ఫుడ్ రుచులకు అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారు. నేడు అమ్మచేతి వంట పిల్లలకు రుచించడం లేదు.





సెల్ సిగ్నల్ రావే.. మా బుజ్జాయికి బువ్వ తినిపించవే!

(ఉప్పలగుప్తం-ఆంధ్రజ్యోతి)

తల్లిదండ్రుల మాట తీరు, అందించే ఆహారం పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేస్తుందనడంలో సందేహం లేదు. చందమామ రావే! జాబిల్లి రావే!..... అన్నీ తెచ్చి మా పాపాయికియ్యవే... అంటూ ఆ కన్నతల్లి తన బిడ్డకు గోరుముద్దలు తినిపిస్తోంది. తిననని మారాం చేస్తున్న పాపాయికి ఏవేవో కబుర్లు చెప్పి మభ్యపెట్టి మరీ ముద్ద నోటికందిస్తోంది. పెదాలు బిగబట్టి ససేమిరా అంటున్న తన బిడ్డకు నయానాభయానా ఆ కన్నతల్లి అన్నం తినిపించి అమ్మగా తన పాత్రకు పూర్తి న్యాయం చేస్తోంది. ఇది గత చరిత్ర. ఇప్పుడు చంటి బిడ్డకు గోరుముద్దలు తినిపించేంత సమయం ఎందరు తల్లులకుంది? తమ పనుల్లో తాము బిజీగా ఉంటున్న తల్లులు సెల్‌ఫోన్ చేతుల్లో పెట్టి పాపాయికి అన్నం తినిపించడం క్షణాల్లో కానిచ్చేస్తున్నారు. చందమామ కథలూ లేవు. బతిమాలి తినిపించడాలూ లేవు. మూడేళ్లు నిండిన బాలల్లో 80 శాతం మంది విద్యాలయాల్లోనే గోరుముద్దలు తింటున్నారు. గతంలో ఐదేళ్లు వచ్చే వరకు పిల్లలు ఇంటి వద్దే ఆటపాటలతో హాయిగా కాలం గడిపేవారు. ఈ కారణంగా వారి మానసిక, శారీరక ఆరోగ్యం ఎంతో ధృడంగా ఉండేది. మరిప్పుడు మూడేళ్లు రాగానే పిల్లలను విద్యాకేంద్రాలకు పంపించడంతో ఇరుకు గదుల్లో రోజంతా గడుపుతున్నారు. వాడిన ముఖాలతో ఇంటికొస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఒక సర్వే 40 శాతం పిల్లల్లో రక్తహీనత ఉన్నట్టు వెల్లడించిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇది నడుస్తున్న చరిత్ర. అన్నప్రాసన అనంతరం తమ పిల్లల్లో వస్తున్న మానసిక మార్పులను తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలి. ఏదైనా ఒక అంశంలో వారి స్పందన తీరును గమనించాలి. వారి ఇష్టాలు తెలుసుకుని మంచివైతే మద్దతివ్వాలి. చెడు విషయంలో వారికి అర్థమయ్యేరీతిలో అవగాహన కల్పించాలి. వారిలో మార్పు తీసుకురావాలి. ఇలా జరగాలంటే తల్లిదండ్రుల మాటతీరు పిల్లలకు నచ్చుబాటయ్యే విధంగా ఉండాలి. పిల్లల ఆహార విషయంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యానికి మాత్రమే ప్రాధాన్యమివ్వాలి.



పిఠాపురం-గొల్లప్రోలు మధ్య ఏలేరు కాలువలో నీటి ప్రవాహం

ఏలేరుకు పెరిగిన ఇన్‌ఫ్లోస్

అవుట్‌ఫ్లోస్ 775 క్యూసెక్కులకు పరిమితం

పిఠాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఏలేరు రిజర్వాయర్‌కు అకస్మికంగా ఇన్‌ఫ్లోస్ పెరిగాయి. కొన్ని రోజులుగా రిజర్వాయర్ నుంచి కాలువలకు నీటి విడుదలను కొనసాగిస్తున్న నేపథ్యంలో నీటి నిల్వలు కొంతమేర తగ్గాయి. దీంతో ఇన్‌ఫ్లోస్ పెరిగినా ఎటువంటి ఇబ్బంది ఉండదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మండలాల నుంచి ఏలేరు రిజర్వాయర్‌లోకి వస్తున్న ఇన్‌ఫ్లోస్ ఉదయం 6 గంటలకు 1175 క్యూసెక్కుల నుంచి 1438 క్యూసెక్కులకు పెరిగాయి. అనంతరం తగ్గినా మరలా మధ్యాహ్నం 12 గంటలకు 2,630 క్యూసెక్కులకు పెరిగింది. రాత్రి వరకు ఇదే స్థాయిలో ఇన్‌ఫ్లోస్ వస్తున్నాయి. కాలువలకు నీటి విడుదలను 975 క్యూసెక్కుల నుంచి 775 క్యూసెక్కులకు తగ్గించారు. ప్రస్తుతం డీసీఆర్ స్లూయిస్ ద్వారా 600 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా, విశాఖ అవసరాలకు 175 క్యూసెక్కులు పంపుతున్నారు.

ప్రస్తుతం ఏలేరు రిజర్వాయర్‌లో నీటిమట్టం 85.58 మీటర్లు ఉండగా, నీటి నిల్వలు 22.125 టీఎంసీలు ఉన్నాయి. గరిష్ఠ నీటిమట్టానికి మరో మీటరు ఉండగా, మరో రెండు క్యూసెక్కుల వరకు నీటిని నిల్వ చేసే అవకాశం ఉంది. ఎగువ ప్రాంతాల్లో వర్షం పడడమే ఇన్‌ఫ్లోస్ పెరగడానికి కారణమని ప్రాజెక్టు అధికారులు చెప్పారు.



హోప్ ఐలాండ్‌ను పరిశీలిస్తున్న అటవీ సంరక్షణాధికారి రామచంద్రరావు

హోప్ ఐలాండ్ సందర్శన

కాకినాడ సిటీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారి ఎన్. రామచంద్రరావు క్షేత్ర స్థాయి తనిఖీల్లో భాగంగా గురువారం కోరింగ అభయారణ్యం పరిధిలోని హోప్ ఐలాండ్‌ను పరిశీలించారు. తీరం వెంబడి ఆలివ్ రిడ్లీ టర్టిల్ నెస్టింగ్ ఏరియాలను చూశారు. ఐలాండ్‌లోను, తీర ప్రాంతంలోను ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని రేంజ్ సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న మడ అడవుల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓఎన్జీసీ జెట్టీ ప్రాంతంలో ముళ్ల పొదలను తొలగించాలని సూచించారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని, కోకోనట్ ప్లాంటేషన్, పామ్ మైరా ప్లాంటేషన్ ఏరియాలను పరిశీలించారు. ఆయన వెంట కోరింగ రేంజ్ అధికారి, సిబ్బంది వున్నారు.



అయినవిల్లిలో కొబ్బరికాయల మొక్కు తీర్చుకుంటున్న సాయిశ్రీనివాస్

కోనసీమ ఆలయాల్లో

సినీ నటుడు బెల్లంకొండ పూజలు

అయినవిల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ నటుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ గురువారం అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తండ్రి సురేష్ 50వేల కొబ్బరికాయల మొక్కులో భాగంగా 10వేల కొబ్బరికాయల మొక్కును చెల్లించుకున్నారు. స్వామి దర్శనం అనంతరం ఆయనకు ప్రధానార్చకుడు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

అంతర్వేది (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రముఖ సినీ హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ విచ్చేశారు. ఆయనకు అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అంతరాలయంలో స్వామివారి దర్శనం అనంతరం ఆయనకు వేదపండితులు మహదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను సూపరింటెండెంట్ పి.విజయసారథి అందించారు.

ఆత్రేయపురం (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రానికి ప్రముఖ సినీ నటుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ విచ్చేశారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



వాడపల్లిలో దర్శనం....



అంతర్వేదిలో వేదాశీర్వచనం...

'పది'లో ఉత్తమ ఫలితాలకు 120 రోజుల కార్యాచరణ

విద్యా శాఖ ఆర్జేడీ నాగమణి



గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న నాగమణి

గొల్లప్రోలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో గతంలో కంటే ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 120 రోజుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని విద్యా శాఖ ఆర్జేడీ నాగమణి ఆదేశించారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించి వెనుకబడిన వారిని గుర్తించాలన్నారు. వారికి 120 రోజులు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. వారి ఉత్తీర్ణత బాధ్యతను సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని కోరారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. అక్షరాలు రాని ఆరో తరగతి విద్యార్థులుంటే గుర్తించాలన్నారు. బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆర్జేడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెజ్ బిరియానీ సరిగ్గా ఉడకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజనం నాణ్యతగా ఉండేలా చూడాలని సూచించారు. ఆయన వెంట గొల్లప్రోలు మండల విద్యా శాఖాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సూర్యప్రకాశరెడ్డి వున్నారు.



మల్లికార్జునరావు దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

సామర్లకోట భీమేశ్వరస్వామి సన్నిధిలో

హైకోర్టు జడ్జి మల్లికార్జునరావు

సామర్లకోట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు జడ్జి టి.మల్లికార్జునరావు సతీ సమేతంగా గురువారం కాకినాడ జిల్లా సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయానికి విచ్చేశారు. వారికి ఈవో బళ్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ (బాబు) ఆధ్వర్యంలో పండితులు సాదర స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అన్ని ఉపాలయాలను దర్శించిన మల్లికార్జునరావు దంపతులు భీమేశ్వరస్వామికి అభిషేకం, బాలా త్రిపురసుందరి అమ్మవారికి విశేష కుంకుమార్చన చేశారు. నంది మండపం వద్ద పండితులు చెరుకూరి సుందరరామయ్య (రాంబాబు), రాజగోపాలశర్మ, వెంకన్న, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్ వేదాశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను ఈవో అందజేశారు. ఈవో నీలకంఠం ద్వారా ఆలయ విశిష్టతను తెలుసుకుని తూర్పు చాళుక్యుల శిల్పకళా చాతుర్యానికి తన్మయులయ్యారు. సామర్లకోట సీఐ కృష్ణభగవాన్, వీఆర్వో నలజర్ల మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



దేదీప్యశ్రీకి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న హెచ్ఎం మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కుమారి

జాతీయ స్కూల్ చెస్ పోటీలకు దేదీప్యశ్రీ ఎంపిక

కాకినాడ సిటీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మన్యం జిల్లాలో మూడు రోజులు జరిగిన బాలురు, బాలికల చెస్ టోర్నమెంటులో అండర్-17 బాలికల విభాగంలో పాల్గొన్న కాకినాడ శ్రీరామ్‌నగర్ మున్సిపల్ స్కూలు విద్యార్థిని ఎస్. దేవి దేదీప్యశ్రీ జాతీయ స్కూల్ చెస్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 27 నుంచి 30 వరకు త్రిపురలో జరిగే జాతీయ స్కూల్ చెస్ పోటీల్లో ఈమె పాల్గొంటుంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కేఎస్ఎన్ మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సీహెచ్ కుమారి విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.



వరిచేలో కొంగలు కనువిందు

కాకినాడ జిల్లా పిఠాపురం జాతీయ రహదారి పక్కన వరిచేనులో గురువారం కొంగలు ఇలా సందడి చేశాయి. గుంపులు గుంపులుగా చేరి ఒకచోట నుంచి మరోచోటుకు ఎగిరిపోతూ.. మధ్యమధ్యలో ధాన్యం గింజలను తింటూ కడుపు నింపుకున్నాయి. ఈ అందమైన దృశ్యాలను ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్ మనిపించిందిలా..

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కాకినాడ

అక్రమ కట్టడాలపై కొరడా!



కాకినాడ 40వ డివిజన్‌లో అక్రమ నిర్మాణాన్ని ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేస్తున్న దృశ్యం

- వెంటనే కూల్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం
- జీవో నెం.225 విడుదల
- అనుమతి లేని నిర్మాణాలకు బీపీఎస్-2025 ద్వారా క్రమబద్ధీకరణకు అవకాశం
- దరఖాస్తుకు 120 రోజుల గడువు

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతి లేని భవనాలు, అదనపు అంతస్తులు, అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చాలని స్పష్టం చేసింది. ఈ మేరకు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్-2025) మార్గదర్శకాలను విడుదల చేస్తూ జీవో నెం.225ను మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ బుధవారం జారీ చేసింది. భవనాల యజమానులు 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 వరకు నిర్మించిన అనుమతి లేని (లేదా) నిబంధనలకు విరుద్ధమైన భవనాలను ఒకసారి క్రమబద్ధీకరించుకోవచ్చు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, సీఆర్‌డీఏ, వీఎంఆర్‌డీఏ, ఐఏఎల్‌ఏ పరిధిలోని గ్రామ పంచాయతీలు కూడా ఈ పథకం కిందకి వస్తాయి.

దరఖాస్తుకు గడువు

నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి 120 రోజులు మాత్రమే. ఇది తుది అవకాశమని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

వీటికి అవకాశం లేదు

ప్రభుత్వ భూములు, ఎండోమెంట్స్, సాగర తీరం, నదీ తీరం, వాగు వెంబడి, ట్యాంక్ బండ్, మాస్టర్ ప్లాన్‌లో రోడ్లు, ఓపెన్ స్పేస్, పార్కుకు వినియోగించే ల్యాండ్‌లు, 2025 ఆగస్టు 31 తర్వాత కట్టిన నిర్మాణాలు, ల్యాండ్ డిస్ప్యూట్ ఉన్నవాటికి అర్హత లేదు.

ఎలా దరఖాస్తు చేయాలి...

www.bps.ap.gov.inలో రిజిస్ట్రేషన్ సేల్‌డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్, ప్లాన్ (ఉంటే), బిల్డింగ్ ఫొటోలు, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ (స్ట్రక్చరల్ ఇంజనీర్ నుంచి), ఇండెమ్నిటీ బాండ్‌లను దరఖాస్తుతో తప్పనిసరిగా జత చేయాలి. దరఖాస్తు ప్రారంభ రుసుము రూ.10వేలు చెల్లించి మిగతా జరిమానా మొత్తాన్ని 120 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది.

రాయితీలు-ప్రత్యేక నిబంధనలు:

1997 డిసెంబరు 31లోపు పాత భవనాలకు 25 శాతం తగ్గింపు, స్లమ్ ప్రాంతాల్లో 50శాతం తగ్గింపు.

ఎవరకి వర్తింపు:

1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కట్టిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుంది.

గతంలోనూ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే...

రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్ పథకాన్ని మరోసారి మరోసారి తీసుకొచ్చింది. ఈ మేరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అనుమతులు లేని భవనాలను క్రమబద్ధీకరించడా నికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం ద్వారా నగర, పట్టణ ప్రజలు తమ నిర్మాణాలను, ప్లాట్లను చట్టబద్ధం చేసుకునే అవకాశముంటుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చింది. అయితే గడువు ముగి యడంతో నిలిపివేశారు. అప్పటి దరఖాస్తుల్లో చాలా వరకు పరిష్కారమయ్యాయి. గత ప్రభుత్వంలో అనుమతులు లేకుండా చాలా నిర్మాణాలు జరిగాయి. ఇప్పుడు వాటి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇస్తోంది. 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేసింది. అయితే ఆ గడువు ముగియడంతో ఆ తర్వాత వాటిని ఆపేశారు. అప్పటి దరఖాస్తుల విషయానికి వస్తే బీపీఎస్‌కు సంబంధించి 90శాతం వరకు పరిష్కారమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అనుమతులు తీసుకోకుండా చాలా భవనాలు, అదనపు అంతస్తుల నిర్మాణాలు జరిగాయి. దీనికి కారణం ఆ పార్టీ నేతల అండదండలు ఉండటమే. అధికారులు కూడా చూసీచూడనట్టు వ్యవహరించారనే ఆరోపణలొచ్చాయి. ఇటీవల చేపట్టిన ఇంటింటి సర్వేలో ఈ విషయాలన్నీ బయటపడడంతో ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం



ప్రభుత్వం చివరి అవకాశంగా ఈ సంవత్సరం ఆగస్టు 31తో పూర్తయిన భవంతులకు బీపీఎస్ ద్వారా అవకాశం కల్పించింది. ఈ పథకం ద్వారా అనుమతులు లేకుండా లేదా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు, అనధికార నిర్మాణాలకు అపరాధ రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. అటువంటి నిర్మాణాలు కూల్చివేస్తాం

- కృష్ణారావు, డిప్యూటీ సిటీ ప్లానర్, కాకినాడ నగరపాలక సంస్థ

జయ జయ.. సత్యదేవా

- పసుపుమయమైన అన్నవరం
- 3వేలమంది సత్యదీక్షల విరమణ
- ఉచిత సామూహిక వ్రతాలు

అన్నవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి గురువారం సత్యదీక్షాపరులతో పసుపుమయంగా మారింది. 27 రోజుల పాటు అత్యంత నియమనిష్ఠలతో దీక్షలు చేపట్టిన సత్య దీక్షాపరులు దీక్షలను విరమించారు. శిరసున ఇరుముడులు పెట్టుకుని పలువురు మెట్టమార్గం, మరికొందరు వివిధ వాహనాల్లో స్వామి సన్నిధికి చేరుకున్నారు. వారందరికీ వార్షిక కల్యాణ వేదికపై ఉన్న అర్చకస్వాములు ఇరుముడులను స్వీకరించారు. వీటిని స్వామిపాదాల చెంతఉంచారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఏర్పాటు చేశారు. సుమారు 3వేలమంది సత్యదీక్షలను విరమించారు.



ప్రత్యేక అలంకరణలో స్వామి,అమ్మవార్లు





ఇరుముడులు సమర్పిస్తున్న సత్యదీక్షాపరులు

సత్యదేవుడికి జన్మనక్షత్ర పూజలు

సత్యదేవుడి జన్మనక్షత్రం మఖ సందర్భంగా గురువారం మూలవరులకు జన్మనక్షత్రపూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. 2గంటలకు స్వామి,అమ్మవార్లను సుప్రభాతసేవతో మేల్కొలిపి అభ్యంగనస్నానమాచరింప చేశారు. ఈ సందర్భంగా మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, పంచామృతాలతో మంత్రపూర్వకంగా అభిషేకం చేపట్టారు. అనంతరం నూతన పట్టువస్త్రాలు ధరింపచేసి సుగంధభరితపుష్పాలతో అలంకరించి సర్వదర్శనాలకు భక్తులను అనుమతించారు. యాగశాలలో ఆయుష్య హోమం నిర్వహించగా ఈవో సుబ్బారావు పాల్గొన్నారు.

ఆర్ఎంసీలో నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వంతో ఎంవోయూ



విజయవాడలో డీఎంఈకి ఎంవోయూ అందజేస్తున్న రాంకోసా ప్రతినిధులు

జీజీహెచ్ (కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (రాంకోసా) ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఆర్ఎంసీ ప్రధాన భవనం పాతది కావడంతో దాని బలోపేతం కోరుతూ రాంకోసా బృందం చేసిన విన్నపానికి స్పందించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గురువారం విజయవాడలోని డీఎంఈ కార్యాలయంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో బృందం డీఎంఈ డాక్టర్ జి.రఘునందన్‌ను కలిసింది. ఈ నేపథ్యంలో రాంకోసా ప్రతినిధులు డీఎంఈని కలిసి రూ.15 కోట్లతో భవనాలు నిర్మించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్, రాంకోసా కార్యదర్శి డాక్టర్ అరుణాదిత్య, డాక్టర్ వాడ్రేవు రవి పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

అమలాపురం టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ పరిధిలోని కూచిమంచివారి అగ్రహారం శివారున నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై సీఐ వీరబాబు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. జనుపల్లికి చెందిన కడలి మహేష్, మురళీ దుర్గాప్రసాద్ (ముమ్మిడివరం), గ్రంథి ప్రసాద్ (అమలాపురం), అమలదాసు వెంకటేశ్వరరావుతో పాటు పట్టాభివీధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న రాజమహేంద్రవరానికి చెందిన మహిళను అరెస్టు చేశారు. రూ.2వేలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

గుండెపోటుతో వ్యవసాయ శాఖ జేడీ కార్యాలయ డ్రైవర్ మృతి



శ్రీనివాసు (ఫైల్)

కలెక్టరేట్ (కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఉన్న వ్యవసాయ శాఖ జేడీ కార్యాలయ కారు డ్రైవర్ కే.శ్రీనివాసు (53) గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. శ్రీనివాసు సామర్లకోటలో నివాసం ఉంటున్నారు. గురువారం ఉదయం 8 గంటలకు కాకినాడ వ్యవసాయశాఖ జేడీ కార్యాలయానికి బయలుదేరడానికి సిద్ధం అవుతుండగా గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన్ని హుటాహుటిన సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో కుటుంబం శోకసంద్రంలో మునిగింది. ఎన్నో ఏళ్లుగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి కారు డ్రైవర్‌గా పని చేస్తూ మంచిపేరు తెచ్చుకున్నారు. జిల్లా వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్, ఇతర ఏడీలు, ఏవోలు, మినిస్టీరియల్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, ఎఫ్‌టీసీ సిబ్బంది సామర్లకోటలో ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. శ్రీనివాసు పార్థివదేహానికి శుక్రవారం అంత్యక్రియలు జరుగుతాయని వెల్లడించారు.

డ్వాక్రా సొమ్ములు స్వాహా..

- పెద్దాపురం మండలం వడ్లమూరులో డ్వాక్రా వీవోఏ చేతివాటం
- దశలవారీగా రూ.28లక్షల మాయం
- పోలీసులకు ఫిర్యాదు

పెద్దాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల సభ్యులు చెల్లించిన సొమ్ములను బ్యాంకులకు జమ చేయకుండా వెలుగు వీవోఏ స్వాహా చేసిన సంఘటన కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం వడ్లమూరులో జరిగింది. ఈ విషయంపై ఏపీఎం పి.సూర్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... డ్వాక్రా వీవోఏగా పనిచేస్తున్న పువ్వల గంగాభవాని మహిళా సమాఖ్య సంఘాల సభ్యుల నుంచి సొమ్ములు వసూలు చేసి... వాటిని బ్యాంకుకు చెల్లించకుండా సొంత ఖర్చులకు వినియోగించుకుంది. సుమారు 40మంది నుంచి రూ.28లక్షలు దశల వారీగా స్వాహా చేసింది. విషయం వెలుగులోకి రావడంతో ఏపీఎం సూర్యనారాయణ పోలీసులు, వెలుగు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఏపీఎం సూర్యనారాయణను వివరణ కోరగా దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాయవరంలోనూ..

రాయవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సొమ్ములు బ్యాంక్‌కు జమ చేయకుండా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరం వెలుగు యానిమేటర్ రూ.107500 పక్కదోవ పట్టిందని, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్టు వైదేహి గ్రూప్ అధ్యక్షురాలు కచ్చా శ్రావణి తెలిపింది. శ్రావణి మాట్లాడుతూ "తమ గ్రూపునకు సంబంధించి సొమ్ములను పలు దఫాలుగా బ్యాంక్‌కు కట్టినట్టు చూపి యానిమేటర్ ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.70వేలతో పాటు మరో రూ.24 వేలు కలిపి మొత్తం రూ.94 వేలు.. ఇలా మొత్తంగా రూ.107500 సొమ్ములు స్వాహా చేసింది' అని పేర్కొంది. తమకు నకిలీ బ్యాంక్ స్లిప్‌లు ఇచ్చారని, తాము చెల్లించిన సొమ్ములకు ఆఫీసు రికార్డుల్లో వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించామన్నారు. దీనిపై వెలుగు ఏపీయం కె.నాగేశ్వరరావును వివరణ కోరగా వైదేహి గ్రూపు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై ఉన్నతాధికారుల ఆదేశాలపై సంఘం లావాదేవిలపై విచారణ నిర్వహిస్తున్నామన్నారు.

మరిడమ్మకు పంచామృతాభిషేకం



మరిడమ్మ

పెద్దాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మరిడమ్మ ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రం మఖను పురస్కరించుకుని గురువారం పంచామృతాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. సహాయ కమిషనరు కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు పూజలు చేశారు. బంగారు, వెండి పుష్పాలతో అర్చన అనంతరం ప్రసాద వితరణ గావించారు. ఆలయ సిబ్బంది రమణ, క్రాంతివీర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఈవో సుబ్బారావుకు విరాళం అందజేస్తున్న దాత

అన్నవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి గురువారం ఒకదాత రూ.లక్ష విరాళంగా సమర్పించారు. ఖమ్మం జిల్లా పేర్వంచకు చెందిన పరిమి నవీన్, నాగమణి దంపతులు రూ.1,11,116 విరాళంగా ఈవో సుబ్బారావుకు అందజేశారు. దాతను ఆయన అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శనం కల్పించారు. దాత సత్యదీక్షను స్వీకరించి 27రోజులపాటు నియమనిష్ఠలతో ఆచరించి గురువారం విరమించడం విశేషం.

వేంకటేశ్వరస్వామి ఆదాయం రూ.14.04 లక్షలు



కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

అమలాపురం టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శ్రీవేంకటేశ్వరస్వామిదేవస్థానంలో హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో లెక్కించారు. దేవదాయశాఖ తనిఖీదారు జంపా రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంచిపల్లి అబ్బులు, ట్రస్టీల సమక్షంలో పోలీసులు బందోబస్తు నడుమ లెక్కింపు చేపట్టారు. 2 నెలల 15 రోజులకు గాను ప్రధాన హుండీ ఆదాయం రూ.11,48,271, శ్రీలక్ష్మీ గణపతి హుండీ ఆదాయం రూ.30,378, వైష్ణవీకనకదుర్గమ్మ హుండీ ఆదాయం రూ.1,20,281, శ్రీజ్ఞానసరస్వతి హుండీ ఆదాయం రూ.45,218 రాగా మొత్తం రూ.14.04లక్షల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి పీవీవీ సత్యకుమార్ పేర్కొన్నారు.

పోస్టాఫీసుల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలు

- సీనియర్ సిటిజన్లకు ఎంతో సౌకర్యవంతం
- కాకినాడ డివిజన్ సూపరింటెండెంట్ కృష్ణ

కాకినాడ సిటీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలు అందుబాటులో ఉన్నాయని తపాలా శాఖ కాకినాడ డివిజన్ సూపరింటెండెంట్ కె.కృష్ణ తెలిపారు. ఈ సేవలు సీనియర్ సిటిజన్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. పెన్షనర్లు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అందించే డోర్‌స్టెప్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సర్వీస్ ద్వారా గానీ, సమీపంలోని పోస్టాఫీసును జనరేట్ చేస్తారన్నారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ జనరేట్ కోసం పోస్ట్‌మ్యాన్/గ్రామీణ డాక్ సేవక్ ద్వారా జీఎస్టీతో సహా నామమాత్రపు లావాదేవీ రుసుం రూ.70 వసూలు చేస్తారన్నారు. ఈ సేవ కోసం పెన్షనర్ ఆధార్ నెంబరు, పెన్షన్ వివరాలను అందించాలన్నారు. సర్టిఫికెట్ జనరేట్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పెన్షనర్ తన మొబైల్ నెంబరుకు నిర్ధారణ ఎస్ఎంఎస్ అందుకుంటారన్నారు. ఆ తర్వాత సర్టిఫికెట్‌ను మరుసటి రోజు పోర్టల్‌లో చూడవచ్చన్నారు. ఇందుకు పెన్షనర్లు సమీపంలోని పోస్టాఫీసును గానీ, పోస్ట్‌మ్యాన్, డాక్ సేవక్‌ను గానీ సంప్రదించాలన్నారు. వారు ఇంటింటికీ సేవ అందించడానికి, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ జనరేట్ చేయడానికి అభ్యర్థించే వ్యక్తిని చిరునామాలో కలుస్తారన్నారు. అందువల్ల పెన్షనర్లు ఈ డోర్‌స్టెప్ లైఫ్ సర్టిఫికెట్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ కోరారు.





ఘనంగా కార్తీక వనసమారాధన

అంబాజీపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అంబాజీపేట మార్కెట్ యార్డులో అరటి వ్యాపారులు, రైతుల ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉసిరి చెట్టు వద్ద అర్చకులు మర్ల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులను తొలగించినట్టు దుష్ప్రచారం

- దళారులే తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నారా
- కార్మికుల నుంచి సొమ్ములు దండుకుంటున్నా పట్టదా
- కౌన్సిలర్ల ఆగ్రహం


మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ బులినాని, చిత్రంలో చైర్‌పర్సన్ నాగేంద్రమణి

అమలాపురం టౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగించినట్టు దళారులు, యూనియన్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు.. ఏ ఒక్కరినైనా కౌన్సిల్ తొలగించిందా.. ఆ దళారులే తిరిగి వారిని విధుల్లోకి తీసుకుంటున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు.. దీనిలో భాగంగా కార్మికుల నుంచి సొమ్ములు దండుకుంటున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికార పక్ష వైసీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొమ్ములు దండుకుని తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు గొవ్వాల రాజేష్, సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర డిమాండ్ చేశారు. అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం చైర్‌పర్సన్ రెడ్డి నాగేంద్రమణి అధ్యక్షతన జరిగింది. పురపాలక సంఘంలో వివిధ కేటగిరీలకు సంబంధించిన 76మంది పనివార్లను వర్కుసోర్సు పద్ధతిపై వికాస సంస్థ ద్వారా తీసుకోవడం జరిగిందని కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ తెలిపారు. వారి కాలపరిమితి ఈఏడాది అక్టోబరుతో ముగిసిందని, ముందస్తు అనుమతులు లేని కారణంగా ఆ సంస్థ జీతభత్యాలు ఆపడం వల్ల విధుల నుంచి వారిని తాత్కాలికంగా నిలుపుదల చేశామన్నారు. అయితే స్వలాభం కోసం కొందరు బయటి వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు చెప్పిందే పురపాలక సంఘంలో జరుగుతుందా అని సభ్యులు నిలదీశారు. అసత్య ప్రచారంపై సభ్యులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పడంతో మీకు బాధ్యత లేదా అని సభ్యులు ప్రశ్నించారు. ఎవరి పొట్ట కొట్టమని కౌన్సిల్ ఎప్పుడూ చెప్పదని గుర్తుచేశారు. కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకుంటే కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే జరగాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులుగా కొత్తవారిని తీసుకుంటారా, పాత వారిని కొనసాగిస్తారా అని టీడీపీ కౌన్సిలర్లు అబ్బిరెడ్డి చంటి, బొర్రా వెంకటేశ్వరరావులు ప్రశ్నించారు. పురపాలక సంఘానికి అత్యవసరంగా 35మంది పీహెచ్ వర్కర్లు, 25 మంది నాన్‌పీహెచ్ వర్కర్లు అవసరమని కమిషనర్ చెప్పారు. ముందు పోస్టుల శాంక్షన్‌కు ఆమోదం తెలపాలని సూచించారు. విధుల నుంచి ఎవరినైతే నిలుపుదల చేశారో వారినే కొనసాగించాలని, కౌన్సిల్ బయట అవినీతికి పాల్పడితే సహించేది లేదని ప్రతిపక్ష నేత యేడిద శ్రీను హెచ్చరించారు. విధులకు గైర్హాజరయ్యే వారిని తొలగించాలని నాగేంద్ర సూచించారు. పారిశుధ్య కార్మికులు మేస్త్రీలతో కుమ్మక్కవుతున్నందున వార్డు అడ్మిన్ సెక్రటరీలు రోజువారీ హాజరు వేసేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్మికులు బయట వ్యక్తుల ఇళ్ల వద్ద పనిచేసి ప్రమాదాల బారిన పడితే పురపాలక సంఘం నష్ట పరిహారం చెల్లించే పరిస్థితుల నుంచి బయటపడాలన్నారు. జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఉన్నాం, నాలుగు ట్యాంకర్లు ఉన్నాయి, వాటన్నింటికీ ఒక్కడే డ్రైవర్ కావడంతో ఐదు రోజులుగా వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా లేదని కౌన్సిలర్ సంసాని వెంకటచంద్రశేఖర్ వివరించారు.

నెలాఖరుకు ఎన్జీటీ బృందం రాక..

అమలాపురం పురపాలక సంఘంలో విండ్రో కంపోస్టు ప్లాంటును ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటి పరిశీలనకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బృందం ఈనెలాఖరులోగా పుర పరిశీలనకు వస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ సభ్యులకు వివరించారు. ఎన్జీటీ నిబంధనలు, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ యాక్టు-2026 ప్రకారం ఘన వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయాలని, లేనిపక్షంలో పెనాల్టీ చెల్లించాల్సి వస్తుందని కమిషనర్ తెలిపారు. వీధి కుక్కల బెడద నుంచి పురప్రజలను సంరక్షించేందుకు యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు సంతాన నియంత్రణ కేంద్రాన్ని ఏబీసీ రూల్స్ ప్రకారం నిర్వహించాల్సి ఉందని కమిషనర్ తెలిపారు. దీనిలో భాగంగా డాగ్ కెన్నెల్స్ నిర్మించాల్సి ఉందని చెప్పారు. ఆయా నిర్మాణాలకు అనుమతులు తీసుకుని సత్వరం నిర్మించాల్సి ఉందన్నారు. క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌ను ఆక్రమిస్తే సహించేది లేదని కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. సభ్యులు దొమ్మేటి రాము, చిట్టూరి పెదబాబు, యండమూరి గంగ, తిక్కా సత్యలక్ష్మి తదితరులు పలు సమస్యలపై కౌన్సిల్‌లో ప్రశ్నించారు.

దళితుల సంక్షేమానికి టీడీపీ పథకాలెన్నో


టీడీపీ అమలాపురం పట్టణ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ఆనందరావుతో సహా ముఖ్యనాయకులు

అమలాపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వాన్ని నమ్ముకుని ఎన్నికల్లో ఓటు వేసిన దళితులకు ఆ పార్టీ పూర్తిగా అన్యాయం చేసిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆరోపించారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తుందన్నారు. గురువారం అమలాపురంలోని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహం వద్ద టీడీపీ పట్టణ కమిటీల ప్రతినిధులతో ఎమ్మెల్యే ఆనందరావు ప్రమాణ స్వీకారం చేయించారు. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు, పట్టణశాఖ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, టీడీపీ ఉపాధ్యక్షుడు శెట్టిబత్తుల దిన్బాబు, మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, నాయకులు నల్లా స్వామి, ఆశెట్టి ఆదిబాబు, భాస్కర్ల రామకృష్ణ, నల్లా మల్లిబాబు, పలివెల శ్రీనివాస్, అబ్బిరెడ్డి చంటి, కర్రి రామస్వామి, మాకిరెడ్డి వీఎస్ఎస్ పూర్ణిమ, గెల్లా మీనాకుమారి, పేరూరి విజయలక్ష్మి, దంగేటి విజయగౌరీలతో పాటు పట్టణంలోని క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీ సభ్యులు భారీగా ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల సమరానికి పట్టణ ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు.

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి


పేరూరులో ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికలు ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. పేరూరులో గురువారం రాత్రి టీడీపీ మండలశాఖ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిని ప్రజలందరికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి బాబు, మండలశాఖ అధ్యక్షుడు చొల్లంగి సత్యసాయిబాబు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, ఏఎంసీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలమూరి దర్మపాల్, మట్టా మహలక్ష్మిప్రభాకర్, దేవరపల్లి వీరేశ్‌కుమార్, చింతా శంకరమూర్తి, మాడా మాధవి, దంతులూరి వాసురాజు, మంథా ఫణి, నడింపల్లి ఉదయబాబు తదితరులు పాల్గొనగా క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం: ఎమ్మెల్యే


టీడీపీ నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే సుబ్బరాజు, ఎమ్మెల్సీ రాజశేఖరం

ముమ్మిడివరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించాలంటే కూటమి ప్రభుత్వం మరో 15ఏళ్ల అధికారంలో ఉండాలని, అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం పద్మావతి శ్రీనివాసా కల్యాణ మండపంలో గురువారం అర్థాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం, పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ కమిటీలన్నీ పరస్పర సమన్వయంతో సమష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో పార్టీకి నిబద్ధతతో పనిచేస్తామని ఎమ్మెల్యే ప్రమాణం చేయించారు. టీడీపీ తాళ్లరేవు మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ధూళిపూడి వెంకటరమణ (బాబి), కట్టా త్రిమూర్తులు, ఐ.పోలవరం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా సాగిరాజు వెంకటసూర్యనారాయణవర్మ(సూరిబాబురాజు), బొంతు శ్రీరాములు, పార్టీ ముమ్మిడివరం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా అర్థాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, కాట్రేనికోన మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చెల్లి సురేష్, ఇసుకపట్ల శివశంకర్, నగర పంచాయతీ అధ్యక్ష, కార్యదర్శులుగా కట్టా సత్తిబాబు, తాడి జానకీరామ్‌లు, నియోజకవర్గ పరిధిలోని పది క్లస్టర్లకు సంబంధించి కన్వీనర్లు, కోకన్వీనర్లు 20మంది, 55మంది యూనిట్లకు కన్వీనర్లు, కోకన్వీనర్లు 110మంది, 268బూత్‌లకు కన్వీనర్లు, కోకన్వీనర్లు 536, మండల, గ్రామ, అనుబంధ సంఘాల కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులకు పార్టీ కండువా కప్పి సత్కరించారు. ఆరోసారి ముమ్మిడివరం మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన అర్థాని శ్రీనివాసరాను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాయకులు గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, మందాల గంగసూర్యనారాయణ, కాకర్లపూడి రాజేష్, ఆకాశం శ్రీను, దొమ్మేటి రమణకుమార్, నడింపల్లి సుబ్బరాజు, దాట్లపృథ్విరాజ్, తాడి నరసింహారావు, ములపర్తి బాలకృష్ణ, దాట్ల బాబు, గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, కడలి నాగు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, చింతలపూడి బాబూరావు, లోకినీడి వెంకటేశ్వరరావు, సబ్బతి ధర్మారావు, టేకుమూరి లక్ష్మణరావు, పొన్నమండ రామలక్ష్మి, వెంట్రు సుధీర్, మెండి కమల, బొక్కా రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, మాదే యోగీశ్వరి, కుడుపూడి మల్లేశ్వరి, కొండేటి వెంకటలక్ష్మి, దండుప్రోలు సత్యం, దంగేటి శ్రీనివాస్, సబ్బతి డేవిడ్‌రాజు, గోదశి గణేష్, మండల, యూనిట్, నియోజకవర్గ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గృహాల మంజూరుపై బీజేపీ శ్రేణుల హర్షం

అంతర్వేది, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం ద్వారా ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రధాని నరేంద్రమోదీ ఆశయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేష్ అన్నారు. అంతర్వేదిలో పార్టీ మండల అధ్యక్షుడు పోతురాజు సురేష్, రాష్ట్ర కిసాన్‌మోర్చా డ్రైనేజీషియల్ కన్వీనర్ చెంపాటి శివరామకృష్ణంరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పట్టాపు సూర్యప్రకాశరావుతో కలిసి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.12.50లక్షలు మొదటివిడతగా మంజూరు చేసిందని, అర్హులైన లబ్ధిదారులు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వాషింగ్‌మెషిన్ బహూకరణ

మామిడికుదురు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మామిడికుదురులోని బాలుర వసతి గృహానికి పూర్వ విద్యార్థి నేల శ్రీనివాసరావు వాషింగ్ మెషిన్‌ను బహూకరించారు. దాత శ్రీనివాసరావును ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీహెచ్ మనోహరరాజు, డి.సత్యనారాయణ, ఎం.నాగరాజు పాల్గొన్నారు.

శివునికి లక్ష బిల్వార్చన

అల్లవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గురువారం శివాలయాల్లో శివనామస్మరణలు హోరెత్తాయి. ఆదిగురువు శివయ్యకు భక్తి ప్రపత్తులతో లక్షబిల్వార్చనలు, ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీరామునితో శివలింగ ప్రతిష్ఠ జరిగిన ఎన్.రామేశ్వరంలోని పార్వతీ రామేశ్వరునికి లక్ష బిల్వార్చనలు, లింగార్చనలు, అభిషేకాలు, కుంకుమ పూజలు జరిగాయి. ఆలయ చైర్మన్ అంగాని రామారావు ఆధ్వర్యంలో ఈవో వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో పురోహితులు పుల్లేటికుర్తి గౌరీశంకర్ బ్రహ్మత్వాన ఉమాశంకర్, వేద పురోహితులు లక్ష బిల్వార్చన పూజలుజరిపించారు. దేవగుప్తంఉమా మల్లేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన జరిగింది.

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక


ప్రమాణ స్వీకారం దృశ్యం

మలికిపురం, నవంబరు13(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం టీడీపీ ఏర్పడిందన్నారు. 2029లో మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేలా ఇప్పటి నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలను గుర్తిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. టీడీపీ రాజోలు ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇన్‌చార్జి అమూల్య మాట్లాడుతూ పార్టీ కోసం అందరం సమష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ముందుగా రెడ్డి సుబ్రహ్మణ్యం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ రాజశేఖరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నూతనంగా నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు చిటికెన రామోహనరావు, రాష్ట్ర డైరెక్టర్లు ముదునూరి చినబాబు, బందెల పద్మ, రాష్ట్ర పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి, రాజోలు ఎంపీపీ కడలి శ్రీదుర్గ, మొల్లేటి శ్రీనివాస్, అడబాల యుగంధర్, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, గెడ్డం సింహ, సాయిబాబురాజు, చెల్లింగి సత్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు ప్రజల కోసం పనిచేయాలి


మాట్లాడుతున్న చిర్ల జగ్గిరెడ్డి

అంబాజీపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులు, పాలకులు, నేతలు ప్రజల కోసం పనిచేయాలని, అగౌరవ పరిచే మాటలను సమర్థించలేనని వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గంగలకుర్రు అగ్రహారంలో వైసీపీ మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్ ఇంటి వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసీపీ చేపట్టే నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో నియోజకవర్గ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాస్, ముఖ్యనేతలను హౌస్ అరెస్టులు చేసి కనీసం సెల్‌ఫోన్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఇటీవల జరిగిన విషయంపై జగ్గిరెడ్డి పరోక్షంగా ఆ నాయకుడికి చురకలు వేశారు. ప్రతి ఒక్కరూ ఆచితూచి మాట్లాడాలన్నారు. పీకే రావు, చింతా అనురాధ, పాముల రాజేశ్వరిదేవి, నీతిపూడి మంగతాయారు, కొర్లపాటి కోటబాబు, దొమ్మేటి సత్యమోహన్, ఎం.ఎం.శెట్టి, దొమ్మేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ హాజరు లేకుంటే చర్యలు

ఉప్పలగుప్తం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయ సిబ్బంది హెచ్ఆర్ఎంస్ పోర్టల్‌లో నూరుశాతం బయోమెట్రిక్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు. పని దినాల్లో రోజుకు రెండు పర్యాయాలు బయోమెట్రిక్ హాజరు ఉండాలన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు దీనిపై బాధ్యత తీసుకోవాలన్నారు. శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు బయోమెట్రిక్ వేయని సచివాలయ సిబ్బంది వివరాలను కార్యదర్శులు తమ కార్యాలయానికి పంపించాలన్నారు. ఈవిషయాన్ని కార్యదర్శులు సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

తెలుగు యువత మండలాధ్యక్షుడిగా వంగా



కాట్రేనికోన, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడిగా వంగా దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేసినట్టు వంగా తెలిపారు. వంగా నియామకం పట్ల అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఫిషరీష్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, కాట్రేనికోన డీసీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్, దాట్ల పృధ్వీరాజు, పవన్, పీఎస్ఎన్ రాజు తదితరులు హర్షం వ్యంక్తం చేశారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే దేవ

మలికిపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం అడవిపాలెంలో రూ.32లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కొల్లు అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవిపాలెంలో నూతనంగా 5ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని, ప్రాధాన్యతాక్రమంలో రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గమంతా 3ఫేజ్ విద్యుత్ అందించే క్రమంలో విద్యుత్ పనులు చేపడుతున్నామన్నారు. పలువురు గ్రామస్తులతోసమస్యలపై చర్చావేదిక నిర్వహించారు. పలువురు విద్యుత్ సమస్యలు ఉన్నాయని, అంగన్‌వాడీ భవనం కట్టాలని, డంపింగ్ యార్డు షెడ్డు వేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని, ఉపాధి పనులు కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వీటిపై సంబంధిత అధికారులతో మాట్లాడించారు. ఎంపీపీ ఎంవీ సత్యవాణి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ పెదకాపు, జడ్పీటీసీ బళ్ల ప్రసన్నకుమారి, సొసైటీ అధ్యక్షుడు బోనం చంటి, సర్పంచ్ బోనం సీతారత్నం, అర్జునరావు, ఎంపీటీసీ ఆవుపాటి శివజ్యోతి, గెడ్డం సింహ, మంగెన వెంకటనరసింహారావు, మేడిచర్ల చాణుక్య, విద్యుత్‌శాఖ ఏఈ బి.ప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ రాజన్, ఎంపీడీవో సీహెచ్‌వీ లక్ష్మీకల్యాణి, తహశీల్దార్ టి.శ్రీనివాసరావు, కొల్లు నరసింహస్వామి, మల్లిపూడి సత్తిబాబు పాల్గొన్నారు.

రోడ్ల నాణ్యతపై ప్రజాభిప్రాయ సేకరణ

అల్లవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకానికి 20ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ నిధులతో నిర్మించిన రోడ్ల వల్ల ఉపయోగాలు, రోడ్ల నాణ్యతపై ప్రజాభిప్రాయ సేకరణపై పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బోడసకుర్రు నుంచి బెండమూర్లంక వరకు రూ.3కోట్ల నిధులతో నిర్మించిన వైనతేయ ఏటిగట్టు రోడ్డు, గోడి గురుకుల పాఠశాల రోడ్డును పంచాయతీరాజ్ అధికారులు పరిశీలించారు. దగ్గర రహదారిగా నాణ్యతా ప్రమాణంతో నిర్మించిన ఏటిగట్టు రోడ్డు అనేక గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉందని ప్రజాప్రతినిధులు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో పీఆర్ అధికారుల కృషి, కాంట్రాక్టరు చొరవలు పలు గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉందని వారు అధికారుల కృషిని అభినందించారు. పంచాయతీరాజ్ ఈఈ పులి రామకృష్ణారెడ్డి, పీఆర్ డీఈఈ అన్యం రాంబాబు, గోడి సర్పంచ్ తోట శ్రీదేవి, తోట నరసింహారావు, చింతా శ్రీనివాస్, చింతా బాబ్జి, రొక్కాల నాగేశ్వరరావు తదితరులు రోడ్ల పరిశీలనలో పాల్గొన్నారు. గోడిలో పీఎంఎస్‌వై పథకం ప్రారంభించి 20ఏళ్లు పూర్తయిన సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్లను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

గానకోకిల సుశీల జన్మదిన వేడుకలు

అమలాపురం రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా దుర్గామల్లేశ్వరస్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవా కార్యాలయంలో గురువారం గానకోకిల పి.సుశీల జన్మదిన వేడుకలను జిల్లాశాఖ అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుశీల 11భాషల్లో 50వేలకుపైగా పాటలు పాడి దేశంలోనే అత్యున్నత పద్మవిభూషణ్ పురస్కారం పొందారని వివరించారు. సుశీల జన్మదినోత్సవ వేడుకల కేక్‌ను కట్‌చేసి గానంలో ప్రతిభ చూపుతున్న కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం, దేవు సరస్వతి, దేవు అనిత, దొంగ భవానీ, కొనుకు వెంకటేశ్వరరావు, పితాని బేబీరావు, యాలంగి రామకృష్ణ పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్‌కు గడువు పొడిగింపు

ముమ్మిడివరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని అనధికార లేఅవుట్లలో ప్లాట్లు, స్థలాలు కొనుగోలు చేసిన యజమానులకు ఎల్ఆర్ఎస్‌లో వాటిని రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు జనవరి 23వ తేదీ వరకు గడువు పెంచినట్టు కమిషనర్ పి.రవివర్మ గురువారం పేర్కొన్నారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కలిగిన వారంతా గడువు ముగియక ముందే ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్‌లో లైసెన్స్ టెక్నికల్ పర్సన్ లాగిన్‌లో లేదా సిటిజన్ లాగిన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకుని ప్లాట్లు రెగ్యులైజేషన్ చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. రెగ్యులరైజ్ చేసుకోని యెడల ఆయా ప్లాట్లకు భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వమన్నారు. వారికి ఏవిధమైన మౌలిక వసతులు కల్పించమని, భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఏవైనా సందేహాలుంటే ముమ్మిడివరం నగర పంచాయతీ పట్టణ ప్రణాళికా విభాగాన్ని సంప్రదించాలన్నారు.

శ్రీశైలంలో ఇందుపల్లి బాలకళాకారిణుల నృత్య ప్రదర్శన



అమలాపురంరూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఇందుపల్లి శ్రీరామాంజనేయ అకాడమీ బాల కళాకారిణులు కార్తీకమాసంలో శ్రీశైలం మల్లికార్జునస్వామివారి దేవస్థానంలో నాట్య ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. ఆధ్యాత్మిక పక్షాన్ని వివరిస్తూ వారుచేసిన ప్రదర్శనలను భక్తులు ఆద్యంతం తిలకించారు. నాట్యగురువు నాగిరెడ్డి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారులను నాట్య మయూరీలుగా తీర్చిదిద్ది ఈప్రదర్శన ఇప్పించారు. ఇప్పటికే వీరంతా విజయవాడ శ్రీకనకదుర్గమ్మ, అయినవిల్లి, అన్నవరం, వాడపల్లి, అప్పనపల్లి తదితర దేవస్థానాలతో పాటు పలుచోట్ల ప్రదర్శనలు ఇచ్చి భక్తుల మన్ననలు పొందారు.

ఘనంగా వనసమారాధన

యానాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): యానాం సుభద్రనగర్ గ్రామంలో స్థానిక నాయకుడు మేడిశెట్టి గోవిందు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన నిర్వహించారు. స్థానిక ఉసిరి చెట్టు వద్ద మేడిశెట్టి గోవిందు, బేసి సరోజిని, మనికంఠ, శ్యామల, స్వాతిక, కముజు గోపాలకృష్ణ, లక్ష్మి, ఆనంద్ ఈశ్వర్, దేవిక కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుభద్రనగర్ మహిళా భజనబృందం భక్తిగీతాలు ఆలపించి భజనలు చేశారు. అనంతరం గ్రామస్తులు, పరిసర ప్రాంతాల ప్రజలతో కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో యానాం ఐక్యశెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు చీకట్ల సత్యనారాయణ, గుత్తుల గోవిందజయరామరావు, చిక్కాల నరసింహమూర్తి, దంగేటి త్రిమూర్తులు, కర్నీడి ఈశ్వరరావు, ఎస్ఆర్ఎంటీ మూర్తి, శ్రీను, గ్రామపెద్దలు, పరిసర ప్రాంతాల ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

ఉప్పలగుప్తం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల వైకల్య నిర్ధారణకు ఈనెల14నుంచి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీవో జి.కృష్ణ తెలిపారు. నవంబరు, డిసెంబరు నెలలకు సంబంధించి సమీపంలోని గ్రామ సచివాలయాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు.

చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం


క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న మల్లాడి

యానాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. యానాం రీజియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల21 నుంచి జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో జరగనున్న అస్మిత్ అథ్లెటిక్స్ బాలికల పోటీల బ్యానర్(బ్రోచర్)ను మల్లాడి ఆవిష్కరించారు. యానాం ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. దీనికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కాపగంటి శేషసుమన్, కార్యదర్శి చింతా వెంకన్న, పీఈటీలు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీడీపీ నూతన కార్యాలయంలో నేడు గ్రీవెన్స్

పి.గన్నవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ నూతన కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30నుంచి 5 గంటలు వరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ టీడీపీ కోకన్వీనర్లు మోకా ఆనందసాగర్, దాసరి వీరవెంకటసత్య నారాయణలు తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు నుంచి వచ్చే వినతులు స్వీకరిస్తామన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మిగిలిన వాటని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ ముఖ్యనాయకులు హాజరుకావాలని కోరారు.

వీరేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన పూజలు

అంబాజీపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గంగలకుర్రు అగ్రహారం శ్రీ పార్వతీ వీరేశ్వరస్వామి, కేశవస్వామి వార్ల ఆలయంలో కాపు సామాజిక వర్గీయుల ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా లక్షబిలార్చన పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రమౌళి సూర్యకామేష్, సుదర్శనం కేశవచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఇరుసుమండలో శ్రీబాలాత్రిపుర సుందరి సమేత శ్రీఆనందేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు శివాలయాల్లో లక్ష బిల్వార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ఏకాదశ రుద్రులను దర్శించుకున్నారు.

విద్యార్థులకు పోటీలు

యానాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మిషన్‌శక్తి, యానాం స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి రాజేంద్ర సూరంపూడి అధ్యక్షతన బాలల దినోత్సవం పురస్కరించుకుని యానాం రిజియన్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఆడపిల్లలను రక్షించండి..ఆడపిల్లలను చదివించండి... మహిళా సాధికారత అనే అంశంపై పోటీలు నిర్వహించారు. యానాంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కోటి సంతకాల'ను విజయవంతం చేయాలి

ముమ్మిడివరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో ప్రతీ కార్యకర్త, నాయకులు, వైసీపీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. అనాతవరం, సీహెచ్ గున్నేపల్లి, క్రాపచింతలపూడిపాలెం, పళ్లవారిపాలెం, అయినాపురం, లంకాఫ్ ఠాణేలంక, కొత్తలంక గ్రామాల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పితాని బాలకృష్ణ, చెల్లుబోయిన శ్రీనివాస్, కాశి బాలమునికుమారి, పెయ్యల చిట్టిబాబు, జగతా బాబ్జి, కోలా గంగాభవానీ, కోలా బాబ్జి, జడ్పీటీసీ కుడుపూడి శంకరరావు, మట్టపర్తి సురేష్, రాయపురెడ్డి జానకీరామయ్య, కాశి రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోడసకుర్రు శాండ్, క్వారీ మత్స్యకార సొసైటీ కార్యవర్గం ఎన్నిక

అల్లవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బోడసకుర్రు వెంకటేశ్వరా శాండ్ అండ్ క్వారీ బోట్స్‌మెన్ మత్స్యకార సొసైటీ కార్యవర్గ ఎన్నిక గురువారం జరిగింది. సొసైటీ అధ్యక్షుడిగా కొప్పాడి దుర్గారావు, కార్యదర్శిగా ధర్మాడి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కోలా ధర్మరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఆరుగురు డైరెక్టర్లతో కార్యవర్గం ఏర్పడింది.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న భక్తులు

వెంకన్న ఆలయంలో భక్తజనం పూజలు

ఆత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాదంలో భక్తజనం పాల్గొన్నారు. క్షేత్రపాలకుడు అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. విజయవాడకు చెందిన వి.శ్రీనివాసరావు-విజయలక్ష్మి దంపతులు వీల్‌చైర్ బహూకరించారు. ఆలయంలో చేపడుతున్న నిత్యాన్నదాన పథకానికి రావులపాలానికి చెందిన ఎస్. శ్రీనివాసగుప్త, సత్యవాణి దంపతులు రూ.50,116 విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటంతో పాటు స్వామివారి ప్రసాదం అందజేశారు.

శాస్త్రీయ విధానంతో పాడిపరిశ్రమ అభివృద్ధి

ఆత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆధునిక శాస్త్రీయ పశువైద్య పద్ధతులను అవలంబించడం ద్వారా పశుపోషకులు అధిక పాల దిగుబడులు సాధించవచ్చునని కాకినాడ పశుగణాభివృద్ధి ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ ఏ.కాంతారావు పేర్కొన్నారు. గురువారం మెర్లపాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించగా, దీన్ని సర్పంచ్ మెర్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి కాంతారావు పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం పశుపోషకులకు అవగాహన కల్పించి ఉచితంగా మందులు, పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యులు ఉమామహేశ్వరరెడ్డి, కల్యాణి, ప్రసాద్, రమాచౌదరి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పశువైద్యాధికారి కాంతారావు



మండల, పట్టణ అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి సుభాష్

టీడీపీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

రామచంద్రపురం(ద్రాక్షారామ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి సుభాష్ కోరారు. గురువారం రామచంద్రపురం లయన్స్ కల్యాణ మండపంలో నియోజకవర్గంలో మండల, పట్టణ, క్లస్టర్ యూనిట్, డివిజన్ బూత్ కమిటీలతో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన విధంగా గుర్తింపు ఇస్తామన్నారు. నియోజకవర్గాన్ని రూ.140 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న పార్టీ అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్ తదితరులు మాట్లాడారు. ముందుగా స్థానిక వెల్ల వంతెన వద్ద నుంచి మంత్రి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. లయన్స్ కల్యాణ మండపం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం పార్టీ జెండాను మంత్రి ఆవిష్కరించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా వుండవిల్లి శివ, రూరల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల అధ్యక్షుడిగా చవ్వాకుల నారాయణమూర్తి, కె.గంగవరం మండల అధ్యక్షుడిగా మేడిశెట్టి రవికుమార్‌లతో పాటు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు, గ్రామ, వార్డు కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నాటక అకాడమీ డైరెక్టరు పెంకె అన్నపూర్ణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టరు సలాది రమేష్, పార్లమెంటు కోఆర్డినేటర్ పలివెల ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సుభాష్ పూజలు

ద్రాక్షారామ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం నరసాపురపేటలోనున్న పార్వతి సమేత భవానీ శంకర స్వామి ఆలయంలో గురువారం లక్షబిల్వార్చన జరిగింది. గణపతి పూజ, భవానీశంకరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ, సూర్య నమస్కారాలు, లక్షకుంకుమార్చన, పూర్ణాహుతి, జ్యోతిర్లింగార్చన కార్యక్రమాలను చెరుకుపల్లి గణేష్‌శర్మ బ్రహ్మత్వంలో అర్చకులు మద్దిరాల శ్రీనివాస దత్తు, పురోహితులు జరిపారు. గురువారం రాత్రి మంత్రి సుభాష్ భవానీశంకరస్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వి.శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ టేకుమూడి వెంకటరమణ, సభ్యులు, గ్రామస్తులు, టీడీపీ నాయకుడు చుండ్రు సూరిబాబు, భక్తులు పాల్గొన్నారు.

తప్పుల సవరణలకు ప్రభుత్వం అవకాశం

మండపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తమ ఆస్తి, ఇంటి పన్నులతో పాటు డోర్ నెంబర్ల తప్పుల సవరణను సరిదిద్దేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ తన చాంబర్‌లో మున్సిపల్ విభాగంలోని రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటి సవరణల కోసం అవకాశం కల్పించిందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మార్పులు, చేర్పులు చేసుకునే వారు తమ దరఖాస్తులను సచివాలయాల్లో అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్.ఓ శాస్త్రి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రంగారావు

కార్తీక వనసమారాధనలతో ఆధ్యాత్మిక అనుభూతి మెండు

కొత్తపేట ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో జరిగే వనసమారాధనలతో ఆధ్యాత్మిక అనుభూతి పొందవచ్చునని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం కొత్తపేటలో ప్రముఖ శిల్పి రాజకుమార్ వడయార్ శిల్పశాలలో నిర్వహించిన కార్తీక వనసమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన గణపతి హోమం, ఉసిరిచెట్టు శివపార్వతుల పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, చిక్కం హనుమంతు, వాసంశెట్టి సత్యనారాయణ, యెలిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నట్టయితే సబ్ డివిజన్ చేయించుకోవాలి



గ్రామసభ నిర్వహిస్తున్న సర్వే ఇన్‌స్పెక్టర్లు

కపిలేశ్వరపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నట్టయితే రైతులు వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని వక్తలు సూచించారు. దీనిగడువు డిసెంబరు నెలాఖరుతో ముగుస్తుందని సహాయ సంచాలకులు సర్వే, భూరికార్డులు ముమ్మిడివరం కార్యాలయ సర్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో కార్యాలయ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎస్.శ్రీనివాస్, స్థానిక మండల సర్వేయరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం కపిలేశ్వరపురం సచివాలయంలో జాయింట్ ఎల్‌పీఎంలకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాయింట్ ఎల్‌పీఎంల విషయమై రూ.50 దరఖాస్తుకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దీనిద్వారా రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, వీఆర్వో సాకా సత్యనారాయణ, గ్రామ సర్వేయరు శ్రీహరి, ఎంపీటీసీ శీలం భాస్కరరావు, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కపిలేశ్వరపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మెంథా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్‌బీకె మాజీ కన్వీనర్ పుట్టా కృష్ణమూర్తి అన్నారు. గురువారం కపిలేశ్వరపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వైసీపీ మండల అధ్యక్షుడు జి.సత్యనారాయణ, ఎంపీపీ ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేశవరంలో గ్రంథాలయానికి చెందిన వివాదాస్పద స్థలంలో నిర్మించిన షెడ్డు

గ్రంథాలయ స్థలంపై తేలని వివాదం

- కొనసాగుతున్న పోలీసు పికెట్
- నేడు పంచాయతీ అత్యవసర సమావేశం

మండపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కేశవరం పంచాయతీకి కూతవేటు దూరంలో వున్న గ్రంథాలయానికి చెందిన సెంటు స్థలంలో నిర్మించిన షెడ్డు వివాదం రెండు వర్గాల మధ్య వివాదానికి తెరలేపింది. గత ప్రభుత్వంలో అదే స్థలాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఒకవర్గానికి షెడ్డు నిర్మించుకునేందుకు అనుమతులు ఇచ్చారు. రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆ స్థలంలో స్వాములు షెడ్డు నిర్మించుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గ్రంథాలయం వీధిలో ఉండే పెరికిలకు కమ్యూనిటీ హాల్ కోసం స్థలాన్ని ఇవ్వగా వివాదం తలెత్తింది. ఈనెల 8న గ్రంథాలయానికి చెందిన స్థలంలో ఒక వర్గానికి చెందిన వారు షెడ్డు వేయడంతో వివాదం జటిలమైంది. పెరికిలకు కేటాయించిన స్థలంలో వైసీపీ వర్గీయులు షెడ్డు వేయడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. షెడ్డు వేసిన వారు వైసీపీ వారుగా పెరికిలు టీడీపీకి చెందిన వారుగా విడిపోయారు. పంచాయతీ కార్యదర్శి ఈనెల 9న గ్రంథాలయానికి సంబంధించిన స్థలంలో అక్రమ కట్టడం తొలగించాలని ఒకవర్గానికి నోటీసు జారీ చేయడంతోపాటు మండపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆరురోజుల నుంచి ఆ స్థలం వద్ద పోలీస్ పికెట్ కొనసాగుతోంది. రెండు వర్గాల మధ్య వివాదం పరిష్కరించే దిశగా కూటమి నాయకులకు బాధ్యతలు అప్పగించినా సమస్య పరిష్కారం కాలేదు. శుక్రవారం పంచాయతీ సమావేశం నిర్వహించి స్థలం వ్యవహారంపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. పెరికిలకు స్థలం కేటాయించడమా లేక వేరే చోట స్థలం ఇవ్వడమా అనేది తేలనుంది. మొత్తం మీద కేశవరంలో కొనసాగుతున్న ఈ వివాదం పరిష్కారం అవుతుందా? లేక రెండు వర్గాల మధ్య విభేదాలకు తావు ఇస్తుందా అనేది శుక్రవారం నాడు జరిగే సమావేశంలో తేలనున్నట్టు తెలిసింది.



ఆర్థిక నేరాలపై అవగాహన కల్పిస్తున్న డీసీసీబీ ఉద్యోగులు

ఆర్థికనేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆలమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆర్థిక నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం డీసీసీబీ బ్యాంక్ ఆలమూరు శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అవగాహన కల్పించేందుకు వీటిని ఏర్పాటు చేశామని ఏజీఎం డి.ఏసుబాబు సూచించారు. తల్లిదండ్రులకు వీటిపై అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. సదస్సులో ఆలమూరు బ్రాంచ్ మేనేజర్ ఐఎస్‌డీ.ప్రసాద్, స్కూల్ ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, పలువురు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ స్టాండింగ్ కమిటీ నియామకానికి

దరఖాస్తుల ఆహ్వానం

మండపేట, నవంబరు, 13(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ స్టాండింగ్ కమిటీ నియామకానికి దరఖాస్తులు కోరుతున్నామని కమిషనర్ రంగారావు అన్నారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పదవీ కాలం 2026 జనవరి నుంచి 2028 వరకు ఉంటుందన్నారు. ఈనెల 22లోపుగా దరఖాస్తులను మండపేట మున్సిపల్ కార్యాలయానికి అందజేయాలన్నారు. దరఖాస్తుదారుడు బార్ అసోసియేషన్‌లో ఏడేళ్లకు మించి సభ్యత్వం కలిగి ఉండటంతోపాటు 60 ఏళ్ల వయసు మించి ఉండరాదన్నారు. దరఖాస్తులో వృత్తి, అనుభవం తదితర అంశాలను పొందుపరచాలన్నారు. పుట్టిన తేదీ, విద్యార్హతల నకళ్లను జతచేసి దరఖాస్తుతో పాటు అందజేయాలని కమిషనర్ కోరారు.

సర్వే నెంబర్లలోని తప్పులను సవరించాలి

కొత్తపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో సర్వే నెంబర్లలో అవకతవకల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటిని సవరించాలని కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి కోరారు. గురువారం తహశీల్దారు వై.రాంబాబు అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సర్పంచ్ జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. అనంతరం తహశీల్దారు వై.రాంబాబు మాట్లాడుతూ కొత్త ఎల్‌పీ నెంబర్లు ఇస్తామని రైతులు ఆందోళన చెందవద్దన్నారు.

పాఠశాలలో వినాయక విగ్రహావిష్కరణ

ద్రాక్షారామ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలగాని తిలక్, సుజాత దంపతులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీనిని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పేరిచర్ల రాజశేఖర్, అరవ విస్సు, అని శ్రీనివాసు, చామర్తి మూర్తి, కోడి ప్రసాద్, ఉమ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లి ఫెర్రీ రేవు మూతతో ప్రజల అవస్థలు

కె.గంగవరం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొన్ని రోజులుగా కోటిపల్లి-ముక్తేశ్వరం ఫెర్రీ రేవు మూతపడటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అమలాపురం వెళ్లడానికి రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల ప్రజలతో పాటు, ప్రతిరోజూ రాకపోకలు సాగించే అధికారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వరదల కారణంగా జూలైలో ఫెర్రీ రేవులో రాకపోకలు నిలిపివేశారు. ప్రస్తుతం వరదలు లేకపోయినా కోటిపల్లి-ముక్తేశ్వరం ఫెర్రీ రేవులో రాకపోకల పునరుద్ధరణకు నేటికీ చర్యలు లేవు. దీంతో అటుఇటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోటిపల్లి ఫెర్రీలో రేవు దాటితే తక్కువ సమయంలో జిల్లా కేంద్రంలోని ఆయా కార్యాలయాలకు చేరుకోవచ్చు. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గ ప్రజలకు చాలా అనువుగా ఉంటుంది. ఫెర్రీలో రాకపోకలు లేకపోవడంతో ఏ పనిమీదనైనా జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే అటు బాలయోగి వారధి, ఇటు రావులపాలెం- జొన్నాడ వంతెన దాటి వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల సుమారు 60 నుంచి 80 కిలోమీటర్ల అదనపు ప్రయాణంతో పాటు సమయం వృధా అవుతుంది. తరచూ జిల్లా కేంద్రంలోని వివిధ కార్యాలయాలు, వివిధ పనులపై వెళ్లే అధికారులు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారు. జూలై నెలలో గోదావరి నదికి వరదలు వచ్చాయి. దీంతో అప్పటి నుంచి కోటిపల్లి ఫెర్రీ లో రాకపోకలను నిలిపివేశారు. తరువాత గోదావరి ఒక్కసారి తగ్గుతూ, మరల పెరు గుతూ వచ్చింది. ప్రస్తుతం గోదావరి తగ్గింది. ఈ తరుణంలో ఫెర్రీలో సుంకాల వసూలుకు మండల పరిషత్ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. టెండర్లు పిలిచి, రేవు నిర్వహణ అప్పగించడానికి ప్రయత్నాలు చేయాలి. లేకపోతే మండల పరిషత్ అధీనంలో నైనా రేవు నిర్వహణ చేపట్టాలి. రేవులో రాకపోకలు ఎప్పుడు పునరుద్ధరిస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. బహిరంగ వేలం నిర్వహించక పోయినా, ప్రత్యామ్నాయ మార్గాల్లో రేవు నిర్వహణ చేసి ఫెర్రీలో రాకపోకలు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



కోటిపల్లి-ముక్తేశ్వరం ఫెర్రీ రేవులో పంటు ప్రయాణం(ఫైల్)



మాచవరంలో రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

రోడ్లు, డ్రైన్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

రాయవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మాచవరం గ్రామంలో నిర్మిస్తున్న పలు సీసీ రోడ్లు, డ్రైన్ల పనులను గురువారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పరిశీలించారు. గ్రామంలో సుమారు రూ.90 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి ఆయా పనుల్లో లోపాలు లేకుండా నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఆయనకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రారెడ్డి, కొవ్వూరి ఆదిరెడ్డి, తీపర్తి రమేష్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కోడి చిన్న అప్పారావు, రొంగల శ్రీనివాసరావు, కర్రి వెంకటరెడ్డి, బత్తుల రామకృష్ణ, చింతలపూడి రమేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.



పేరవరంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ఆత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నేటి నుంచి 58వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పేరవరంలో గురువారం వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయాధికారి శ్రీదేవి నిర్మల పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి చేతుల మీదుగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఆత్రేయపురం శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్టు శాఖాధికారి టి.నమశ్శివాయ తెలిపారు.

విజయవంతం చేయండి

కపిలేశ్వరపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో నేటి నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్టు గ్రంథాలయ అధికారిణి డి.శివకుమారి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు జరిగే అయా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. అయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులతో బహుమతి ప్రదానంతో వారోత్సవాలు ముగియనున్నట్టు గ్రంథాలయాధికారిణి శివకుమారి తెలిపారు.

శ్రీనివాసరెడ్డికి అవార్డు

రావులపాలెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రావులపాలానికి చెందిన పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి చేసిన పరిశోధన వ్యాసానికి తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరుకు చెందిన షణ్ముగం సెంటర్ ఫర్ మెడిసినల్ ప్లాంట్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఉత్తమ పరిశోధన వ్యాసంగా అవార్డు అందించినట్లు ఆయన తెలిపారు. రిమూవల్ ఆఫ్ హేవీ మెటల్స్ ఫ్రమ్ గోదావరి రివర్ వాటర్ బై సిల్వర్ నానో పార్టికల్స్ అనే అంశంపై చేసిన వ్యాసానికి ఉత్తమ అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డును తంజావూరులో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయనకు అందించారన్నారు.


సొంత నిధులతో కాల్వరేవు వద్ద మరమ్మతులు

మండపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ద్వారపూడికి చెందిన కూటమి నాయకుడు, వస్త్ర వ్యాపారి గోణం పుల్లయ్య తన సొంత నిధులతో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద కాలువ పాంచాలుకు మరమ్మతులు చేయించి ఉదారత చాటుకున్నారు. గ్రామంలో జరిగే పలు కార్యక్రమాలకు భక్తులు ఇక్కడ స్నానాలు చేస్తుంటారు. కాలువపాంచాలు పాడవటంతో ప్రజల ఇబ్బందులను గమనించిన ఆయన సొంత నిధులతో గురువారం వాటికి మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు మురళీకృష్ణతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

చేతివృత్తులతో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలి

ఆలమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వనరులను ఉపయోగించుకుని చేతివృత్తుల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని అధికారులు సూచించారు. జొన్నాడలో గురువారం జొన్నాడ ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ చైర్మన్ ఎం.రాజబాబు అధ్యక్షతన జరిగిన గ్రామోద్యోగ్ వికాస్ యోజనపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఏపీ కెవీఐసీ డైరెక్టర్ ఎస్.గ్రీప్, అసిస్టెంట్ డైరెక్టర్ రహమ్‌తుల్లా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవవర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి



తామరపల్లిలో స్వామిత్వ సర్వే గ్రామసభలో మాట్లాడుతున్న వక్తలు

కె.గంగవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తామరపల్లిలో గురువారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. సభలో ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి సరేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఖాళీ స్థలాల వివరాలు తెలిపారు. వీటికి సంబంధించిన రికార్డులు ఉంటే పంచాయతీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. గ్రామసభకు సర్పంచ్ తోకల మంగ అధ్యక్షత వహించగా, కూటమి నాయకులు గన్ని శ్రీనివాసు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



సత్యవాడలో ధాన్యం కొనుగోలు కరపత్రాన్ని చూపిస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కె.గంగవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకుని మద్దత్తు ధరను పొందాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సలాది రమేష్ అన్నారు. గురువారం సత్యవాడ సొసైటీ వద్ద ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు సలాది సీతారాముడుతో కలిసి ప్రారంభించారు. మద్దత్తు ధరకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సలాది వెంకన్న(శ్రీను), కూటమి నాయకులు బండారు చినబాబు, సలాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి

మంత్రి సుభాష్

ద్రాక్షారామ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆయనకు అర్జీలు అందజేశారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, చవ్వాకుల నారాయణ మూర్తి, మేడిశెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం: కష్టకాలంలో ఉన్న ఒక కార్యకర్త కుటుంబానికి మంత్రి సుభాష్ రూ. 20వేలు ఆర్థికసాయం అందజేశారు. రామచంద్రపురంలోని జల్లిపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తొగరు శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మంత్రి గురువారం పార్టీ కార్యాలయానికి అతన్ని పిలిపించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం రూ.20 వేల చెక్కును శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబూరావు, మురళి, ప్రకాష్ తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.